పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰی عَلَی اللّٰہِ کَذِبًا اَوۡ کَذَّبَ بِاٰیٰتِہٖ ؕ اِنَّہٗ لَا یُفۡلِحُ الظّٰلِمُوۡنَ ۝

**అనువాదం:** అల్లాహ్‌కు అబద్ధమును అంటగట్టిన వాడు లేదా అతని సూక్తులను నిరాకరించు వాని కంటే అన్యాయుడు ఎవడుండ గలడు. నిశ్చయముగా అన్యాయులు విజయమును పొందలేరు.

**(అన్ఆమ్: 22).**



بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 7 సంచిక : 21

వార్షిక చందా 575/-రూ॥

**26 మే, 2022 క్రీ. శ. 24 షవ్వాల్ 1443 హి, ఖ. 26 హిజ్రత్, 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

దేవుడు ఎప్పటి వరకైతే తనంతట తానే తన నిదర్శనములతో గుర్తింపబడడో, అప్పటివరకు మానవుడు తన శక్తి సామర్థ్యములతో సర్వాంతర్యామి అయిన ఆ దైవంను కనుగొనలేడు.

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ వ మహ్దియే మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:-**

గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా: వాస్తవాలతో, ఆధారాలతో సమ్మేళనం చేసిన ఈ సంపూర్ణ గ్రంధము నుండి అల్లాహ్ అనుగ్రహం, కరుణలతో ఈ దాసుడే మసీహ్ మౌఊద్ అని కేవలం సాక్షాధారలతో నిరూపించడమే కాకుండ ఇస్లాం సజీవమైన, మరియు స్వఛ్ఛమైన ధర్మమని కూడ నిరూపించడం జరిగినది. బ్రాహ్మనుల వలే, ఆర్యులవలే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతామని ప్రతిజాతి వారు తమనోటి వెంట సాక్షం ఇచ్చినప్పటికి ఆరాధ్యవాగ్దాతలు మాత్రం పురాణములలో అణువణువును దైవత్వంలో భాగమని, ఇదే సృష్టి ఆదినుండి కొనసాగుచున్నదనే సాంప్రధాయమును కల్గి యుండిరి. అయినప్పటికి ఈ జాతులన్ని దేవుని ఉనికిపై విశ్వాసభరితమైన నిదర్శనమును చూపించలేవు. అంతేగాకా దేవుని దైవత్వంపై వీరికి మనస్పూర్తిగా నమ్మకం లేదు.⋆అందువలనే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతాము అని వారు అను నది కేవలం ఒక ప్రకటణ మాత్రమే. కావున వారి ఈ ప్రకటణలు స్వఛ్ఛమైన ఆరాధనల స్థితిని వారి హృదయాలలో ఏర్పర్చలేవు. ఇలాంటి వారు దేవుడు ఒక్కడే అని విశ్వసించడం ఏమోగాని వాస్తవానికి వారికి దేవుని పైనే ఖఛ్ఛితమైన విశ్వాసం ఉండదు. పైగా వారి హృదయాలు అంధాకారంతో నిండి యున్నవి.

గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా : దేవుడు ఎప్పటి వరకైతే తనంతట తానే తన నిదర్శనములతో గుర్తింపబడడో, అప్పటివరకు మానవుడు తన శక్తి సామర్థ్యములతో సర్వాంతర్యామి అయిన ఆ దైవంను కనుగొనలేడు. అదే విధముగా ఎప్పటివరకైతే దేవుడు తన స్వఛ్ఛమైన అనుబంధపు హస్తమును మనకు అందించడో అప్పటి వరకు మనము అతనితో స్వఛ్ఛమైన అనుబంధమును ఏర్పర్చుకోలేము. మరియు ఎప్పటివరకైతే అద్వితీయుడైన దైవం నుండి ఒక తేజస్సు మన హృదయంలో ప్రవేశించదో అప్పటివరకు మన మదిలో గల అపవిత్రత దూరం కాజాలదు. కేవలం ఖుర్ఆన్ మజీద్‌ను అనుసరించడం వలనే ఆ అనుబంధము లభించునని నేను ప్రత్యక్ష సాక్షమును ప్రవేశ పెట్టుచున్నాను కావున వీక్షించుము. నేడు మరే ఇతర దైవ గ్రంధాలలో మనకు ఈ జీవనజ్యోతి లభించదు. ఆకాశం క్రింద స్వఛ్ఛమైన ఇష్టసఖుని రూపంను చూపించు గ్రంధము ఇది ఒక్కటే. అనగా పవిత్ర ఖుర్ఆన్.

నాజాతి ప్రజలు నాపై ఎన్ని విధాల అభాండాలు వేసినను నేను ఆ అభాండాలను పట్టించుకోను. ఒకవేళ నేను వాటికి భయపడి ఋజుమార్గంను వీడినచో అది చాలా దుర్మార్గమగును. దేవుడు ఒక వ్యక్తికి తానే స్వయంగా తన దివ్యదృష్టిని ప్రసాధించి, తానే స్వయంగా అతనికి మార్గదర్శనం చేస్తు, అతనికి తన సంభాషణలతో సత్కరించుచు, అతని సత్యత కొరకు వేల నిదర్శనములను చూపించినప్పుడు కేవలం వ్యతిరేకుల అభాండాలకు భయపడి తేజోవంతమైన సత్యనిదర్శనం నుండి ఆ వ్యక్తి తన ముఖం చాటు చేసుకోగలడని వ్యతిరేకులు ఎలా భావించుచున్నారు. అంతేగాకుండ వ్యతిరేకులు అంతర్గతంగా, బహిర్గతంగా నా లోపాలను అన్వేషించుచున్నప్పటికి నాకు ఎలాంటి అభ్యంతరము లేదు. ఎందుకనగా వారి అన్వేషణలో కూడ నా మహత్యమే బహిర్గత మగును. ఒకవేళ నాలో అనేక లోపాలు ఉన్నచో, అంతేగాక వారు నాగూర్చి ప్రకటించినట్లుగా నేను చేసిన వాగ్దానంను నెరవేర్చని వానిని, అసత్యుడుని, మోసగాడిని, ఇతరుల ఆస్తిని కొట్టేసేవాడిని, అన్యాయంగా ఆర్జించేవాడినే, జాతిని చీల్చేవాడిని, అల్లకల్లోల స్థితిని సృష్టించే వాడిని, పాపిని, దురాచారిని, దేవునిపై విశ్వాసం లేని వాడిని, మంచివారి, మేలు కోరువారిపట్ల అసభ్య పదజాలం ఉపయోగించే వాడినే అయినచో, అంతేగాక నా వ్యక్తిత్వంలో చెడు, పోకిరితనం, తుచ్ఛకోరికలు ఉండి నేను కేవలం ప్రపంచమును మోసం చేయుటకే ఈ దుఖానంను కొనసాగించుచున్నచో, నవూజుబిల్లాహ్ మరల వారు నాగూర్చి తెల్పినట్లుగా నాకు దేవునిపై నమ్మకం లేనిచో, మరియు నాలో ప్రపంచములో గల చెడులన్ని ఉన్నచో, ఇలా అన్ని రకాలు దుష్టత్వంలు నాలో ఉన్నప్పుడు, ఇతరులపై నేను దౌర్జన్యం చేయుచున్నప్పుడు, అనేకుల సంపాధనను నేను తినుచున్నప్పుడు, దేవదూతల గుణం కల్గిన వారిని నేను అసభ్య పదజాలంతో గుర్తుచేసుకొనుచున్నచో, అందరికన్న ఎక్కువ మోసగాడిని నేనే అయినచో, చెడ్డవాడిని, దుర్మార్గున్ని, అసత్యకోరుడని నేనే అయినచో మరి దేవదూతల లక్షణం కల్గిన మీరు నాతో సత్య, అసత్య పోటిలలో పాల్గొనప్పుడు వ్యతిరేకులు ఓడిపోవుటలో గల రహస్యం ఏమిటో? నా నాశనం కొరకు ప్రార్ధనలు చేసిన మీరు ఎందుకు నాశనం అగుచున్నారు? నాపై అనేక కేసులు పెట్టినకూడ నేను వాటన్నింటిలో విజయం సాధించగా మరి ఆ కేసులలో మీరెందుకు ఓడిపోవుచున్నారు? కావున పై విషయాలకు సంబంధించిన కొన్ని నిదర్శనాలను ఈ గ్రంధములోనే పరిశీలించుము. వాస్తవానికి ఇలాంటి పోటిలు జరిగినప్పుడు నేనే నాశనం కావలసినది, నాపైనే పిడుగు పడవలసినది, (9వ పేజీలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు:రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా చుట్టు ప్రదక్షణలు చేశారు. ఆ సమయంలో హుజూర్ (స) ఒంటెపై కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) హజరె అస్వద్ వద్దకు వచ్చిన ప్రతి సారి తమ చేతిలో ఉన్నటు వంటి ఒక వస్తువును దానివైపు చూపుతూ అల్లాహ్ అక్బర్ అని పలికేవారు.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా గారు ఇలా తెలిపారు: పై హదీస్‌లో అనారోగ్యమని ఎక్కడ ప్రస్తావించబడలేదు కాని అబూ దావూద్ రజి మాత్రం పొందుపర్చిన హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖనంలో ఈ పదాలు గలవు. అన్న రసూల ల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ ఖదిమ మక్కత వహువ యష్‌తకీ ఫతాఫ అలా రాహిలతిహీ అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స) అనారోగ్యంతో ఉన్నారు. కావున హుజూర్ (స) తమ ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేశారు. ఒక వ్యక్తి సుదూర ప్రయాణం చేసి మక్కాకు చేరుకున్న తరుణంలో అనారోగ్య మునకు గురైనచో ఇస్లామీయ ధర్మశాస్త్రము వారికి సౌకర్యవంతమైన అవకాశాన్ని కల్పించింది. వారిని హజ్ యాత్ర పుణ్యము నుండి నివారించలేదు. అలాంటి వారు తమ ఒతాము ప్రయాణించిన సాధనాల ద్వారా ప్రదక్షణలు చేయవచయ్యును.

హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు: నేను అనారోగ్యముగా ఉన్న విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియ జేయగా, ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేయమని హుజూర్ (స) అదేశించారు. అలా నేను ప్రదక్షణలు పూర్తి చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా ప్రక్కన నమాజ్ చదువుచున్నారు. హుజూర్ (స) **వత్తూరి వ కితాబిన్ మస్‌తూరిన్** పఠించారు. (బుఖారి)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:-

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా విని హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ప్రస్తావించిన పలు సామెతలను, కథలను గత కొన్ని జుమా ప్రసంగాలలో నేను తెలుపుచు వస్తున్నాను. నేడు కూడ నేను వాటిని ఎంపిక చేయుచుండగా భారతదేశంలో, పాకిస్తాన్‌లోని ఆ ప్రాచీన సామెతలు, కథలు నేటికి కొనసాగడానికి కారణం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అని ఆలోచన కలిగెను. ఒకవేళ ఇవన్నియు జమాఅత్ సాహిత్యములో లేనిచో ఎనాడో కనుమరుగు అయిపోయేవి. ఈ ఆధునిక యుగంలో అవి ఎవరికి తెలిసేది కాదు. ఈ కథనాలన్నియు నేడు అనేక భాషలలో అనువాధించ బడుచున్నవి. ఈ ప్రక్రియను నేను గమనించుచున్నాను. ఇందులో కేవలం కథనాలే కాకుండ పలు నిజమైన సంఘటనలు కూడ గలవు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కథనాల ద్వారా ఉపదేశములు కూడ చేసిరి. కొన్ని చోట్ల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని విషయముల వైపు దృష్టి మళ్లించేవారు. బాహ్యాములో సామెతలు అయినను వాటిలో కూడ సంస్కరణ కోణమును మన ముందు ప్రవేశపెట్టేవారు. ఇటువంటిదే ఒక సామెత తెలుపుచున్నాను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వినిపించిన ఆ కథనాన్ని హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఈ విధముగా తెలిపిరి: ఒక స్త్రీ పువ్వులు విక్రయించేది. ఆమెకు ఇద్దరు కుమార్తెలుండిరి. ఒకరి వివాహము కుమ్మరి వ్యక్తితో కాగా, రెండో కూతురు వివాహము తమ జాతికి చెందిన వారితోనే జరిగినది. మేఘాలు కమ్ముకోగానే ఆమె ఆందోళన చెందుచు అటు ఇటు పరుగులు తీసేది. ఏమైనదని ప్రజలు అడగగా నా ఒక కూతురు జీవితం నాశనమైనదని ఆవేధన వ్యక్తం చేసేది. అనగా వర్షము కురిసినచో కుమ్మరి వారి వ్యాపారము నాశనమయ్యేది. వర్షము కురవనిచో పువ్వులు విక్రయించే తన రెండో కూతురు మనుగడ కూడ నాశనమైనదని కలత చెందేది. ఎందుకనగా వర్షము పడనిచో పువ్వులు మొ॥ విరబూసేవి కావు. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 3, పుట 211)

చాలా తేలికైన ఈ సామెతను తెలుపుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేడి వారు. ఖాదియాన్‌లోని ఇద్దరు వ్యక్తుల మధ్య విభేదము ఏర్పడెను. స్నేహితులు నచ్చచెప్పిరి. కాని వారు లేదు, లేదు మేము అంగ్లేయుల న్యాయస్థానమునకు వెళ్లెదమని ఇద్దరనిరి. పరస్పరము ప్రభుత్వ న్యాయస్థాణములో వాజ్యము వేసిరి. వాజ్యమునకు హాజరు కావలసివచ్చినప్పుడు వారు స్వయముగా లేదా వారి ప్రతినిది ఒకరు, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదికి వచ్చి దుఆ చేయగలరని అనేవారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఇద్దరు నా అభిమానులే, వారితో అనుంబంధము కూడ గలదు. ఒకరు ఓడిపోవాలని, ఒకరు విజయమును పొందవలెనని నేను దుఆ ఎలా చేయగలను. సత్యవంతుడే విజయం సాధించాలని మాత్రమే నేను దుఆ చేయగలను.

నేడు ఇదే పరిస్థితి కనువిందు చేయుచున్నది. అహ్మదీయులు పరస్పరం విభేదించుకున్నప్పుడు ఖజాలో లేదా న్యాయస్థానంలో వాజ్యము వేసి దు:ఆ కొరకు లేఖలు వ్రాయుదురు. ఇలాంటి వారి దు:ఆ కొరకు లేఖలు వ్రాయడం వర్షం వర్షించడం లేదా వర్షించక పోవడం వలేనే యుండును. లేదా కుమ్మరి వారితో వివాహం జరిగిన వారికి అన్యాయం జరుగును. లేదా పువ్వులు విక్రయించే వారితో వివాహం జరిగిన వారికి అన్యాయం జరుగును. ఏవరో ఒకరికి తప్పక నష్టం వాటిల్లును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో ఇలాంటి వాజ్యములు కొనసాగినప్పుడు నేటి కాలంలో కొనసాగడంలో తప్పు ఏమిటని ఈ కథనం ద్వారా కొందరు భావించుకొందురు. వారి ఆలోచన సరైనదే. ఇందులో ఎలాంటి తప్పులేదు. న్యాయం కోసం న్యాయస్థానమునకు మానవుడు వెళ్లడం సమంజసమే. కాని పరస్పరం కూర్చొని మిత్రుల మధ్య తీర్మానించగలిగినచో, కలిసి కూర్చొని మధ్యవర్తి ద్వారా పరిష్కారము జరిగే అవకాశమున్నచో న్యాస్థానమునకు వెళ్లకూడదు, మొండి వైఖరి అవలంభించకూడదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పద్ధతిని ఇష్టపడేవారు కాదు. మొండితనము మంచిది కాదు. అందుకే మొండితనము నుండి దూరముండవలెను. దుఆ కొరకు చెప్పి ఇమామ్‌ను ఇబ్బందికి గురి చేయకూడదు. ఇద్దరు అహ్మదీయులైనచో ఎవరి కొరకు అతడు దుఆ చేయవలెను, ఎవరి కొరకు దుఆ చేయకూడదు. ఇలాంటి పరిస్థితులలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిన మార్గమునే అవలంభించ వలసి యుండును. అనగా అల్లాహ్ తాలా ఏవరు హక్కు దారులో వారికి న్యాయం సమకూర్చుము అని దు:ఆ చేయవలసి యుండును.

మరో విషయము అనగా తల్లిదండ్రులను గౌరవించు, మర్యాదగా చూసుకొను వైపు అల్లాహ్ తఆలా మన దృష్టి మళ్లించెను. ధార్మిక విషయములు, అల్లాహ్ తఆలా ఆదేశములు తప్ప మిగతా విషయములలో తల్లిదండ్రుల విధేయత వహించవలెను. వారి హక్కులు చెల్లించవలెను. ధార్మిక విషయము ఎదురైనప్పుడు నిస్సందేహముగా నేను మిమ్ములను గౌరవించుచున్నాను, కాని అల్లాహ్ తఆలా విషయమైనందున నేను ఈ విషయమును నమ్మలేను అని తల్లిదండ్రులకు చెప్పవలెను.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. తన తల్లిదండ్రులతో సత్ప్రవర్తనను కల్గియుండుట ప్రతి మానవుని కర్తవ్యము. వారి పట్ల అవిధేయత వహించకూడదు. కాని యువకులలో అనేకులు తమ తల్లిదండ్రులను గౌరవించడం లేదు. వారి హక్కులను పట్టించుకోవడం లేదు. విచారమేమనగా సంతానములో ఒకరికి మంచి పదవి లభించినచో తన పేద తల్లిదండ్రులను కలిసేందుకు కూడ సిగ్గుపడును.

ఒక సారి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. ఒక హిందువు చాలా కష్టాలు భరించి తన కుమారుడిని బి.ఏ మరియు ఎం.ఏ చదువించగా అతను పట్టబద్రుడైన తదుపరి డిప్టి ఉ ధ్యోగమును పొందెను. సివిల్ సర్విస్‌గా బాధ్యతలను నిర్వహించుచుండెను. ఆ రోజులలో డిప్టి ఉధ్యోగము చాలా గౌరవప్రధమైన ఉధ్యోగము. కాని నేటి కాలంలో అంతగా ప్రాధాన్యత లభంచడం లేదు. కుమారుడు డిప్టిగా బాధ్యతలను నిర్వహించుచున్నాడు కావున అతనిని చూసిరావలెననే కోరిక ఒకరోజు ఆ తండ్రికి కల్గెను. దానితో అతడు తన కుమారిడి వద్దకు చేరుకోగా, కుమారుడు న్యాయవాదులతో, అధ్వకేట్లతో సమావేశమును కొనసాగించుచుండెను. ఇతడు కూడ తన మలినమైన పంచతో ఒక ప్రక్కన కూర్చొనెను. సమావేశము కొనసాగుచుండెను. అందులో ఏవరో ఒకరికి అతను అలా కూర్చోవడం సమంజసం అనిపించలేదు. దాంతో మన సమావేశములో కూర్చున్న ఈ వ్యక్తి ఎవరని ప్రశ్నించెను. అందుకు డిప్టి గారు ఆందోళన చెందుచు, సిగ్గుపడుచు ఇతను మా సంరక్షుడని తెలిపెను. అనగా పోషించేవాడని అర్థం. తన కుమారుడి మాటలను విన్న ఆ తండ్రికి పట్టలేనంత ఆవేశం కల్గినది. తన దుప్పటిని సరిచేసుకుంటు నిలబడుతు అయ్యా! నేను అతని పోషకుడిని కాదు. అతని తల్లిని పోషించేవాడినని చెబుతు అక్కడి నుండి వెళ్ళిపోయెను. సమావేశంలో పాల్గొన్నవారికి ఆ వ్యక్తి డిప్టి గారి తండ్రి అని తెలిసిన పిమ్మట వారు డిప్టిగారిని ఈ విషయం ముందే తెలిపినచో మేము వారిని గౌరవించేవారము కదా, వారికి కూర్చునే అవకాశంను కల్పించేవారము కదా! అని మందలించిరి. ఇలాంటి విషయాలను మనము రోజు చూస్తూనే ఉంటాము. ఒకవేళ బందువులు పేదవారైనచో వారితో మమేకమవడంలో వెనుకడుగు వేయుదురు. అది వారి తోబుట్టువులైన గాని, లేదా మరే ఇతర బందువులైనగాని కావచ్చును. వారి సిరిసంపధలలో ఎలాంటి తరుగుదల రాకూడదని జాగ్రత పడుతుంటారు. మొత్తమునకు తల్లిదండ్రులతో సత్ప్రవర్తనతో నడుచుకోవడం, ఇతర బందువులతో మర్యాదగా మసలుకోవడం నుండి దూరం ఉందురు. లాంటివారు తమ తల్లిదండ్రుల గౌరవంను కాపాడుటకు బదులు వారి గౌరవానికి మచ్చను తెచ్చెదరు.

( సేకరణ: తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 593)

ఒకసారి హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: కొందరు వ్యక్తులు విద్యావంతుల లేదా ఉపన్యాసకుల ప్రసంగాలను తాత్కాలిక ఆనందము పొందుటకు మాత్రమే విందురు గాని వాటినుండి ప్రయోజనం పొందుటకు మాత్రము వినరు. ఈ విషయమును గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) కూడ ఇట్లు తెలిపిరి. సమావేశములలో ఫలానా వ్యక్తి ప్రసంగము చాలా బాగుండును, దానినే వినాలని రాకూండ ఆ సమావేశములలో ఏమి సంబోధించుచున్నారు, వాటి నుండి ఎలా లబ్ది పొందాలని ఆలోచించవలెను. కాని కొందరు ఉపన్యాసకుని భావంను గాని, ఉపన్యాసమును గాని అర్థము చేసుకోలేరు. కేవలం తాత్కాలిక ఆనందము పొందుటకు వచ్చెదరు. ఇదే విధముగా భావాలను రేకెత్తించే రీతిలో అనర్గలంగా కొందరు ఉపన్యాసకులు ప్రసంగించెదరు లేదా ప్రసంగించుటకు ప్రయత్నింతురు. వివిధ స్వరములు తీయుదురు, కృత్రిమంగా దుఃఖమును కలిగించుటకు ప్రయత్నింతురు. ఇటువంటి ఉపన్యాసకుని గురించి తెలుపుచు ఇట్లనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసకుని గురించి తెలిపేవారు. అతడు ప్రసంగము కొరకు నిలిచెను. అతని అంశము చాలా దుఃఖకరముగా యుండెను. ఒక వ్యక్తి వచ్చి నిలిచెను. అతడు వ్యవసాయదారుడైనందున అతని చేతిలో ఒక దంతే యుండెను.

(10వ పేజిలో)

# జుమా ప్రసంగము

హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలం నాటి ఉపద్రవాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ ఆంశంను గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తమ రచన సిర్రుల్ ఖిలాఫాలో ఈ విధముగా పేర్కొన్నారు. “ ఇబ్నే ఖుల్దూన్ .... ఇలా వ్రాసారు. “ అరబ్‌కు చెందిన సాధారణ మరియు మధ్య, ఉన్నత వర్గాల వారందరు ఇస్లాంను వదిలి వేశారు. బనూ తే మరియు బనూ అసద్ తెగలవారు తులైహా తెగతో కలిసిపోయారు. అదే విధ ముగా బనూ ఘత్ఫాన్ వారు కూడ ఇస్లాంను వీడినారు.

ఈ ఖుర్ఆన్ బోధనలు మరియు సిద్ధాంతాలను ఆధారము చేసుకొని ఇక బలాన్ని చేకూర్చు ఆంశమేమనగా, ఖుర్ఆన్ కరీంలో అనేక చోట్ల దాంబికులను గూర్చి ప్రస్తావించడం జరిగింది. అంతేగాకా అవిశ్వాసుల దుష్టత్వాల కంటే దాంబికుల దుష్టత్వాలను గూర్చియే అధికముగా ప్రస్తావించినది. వారిని కపట మోసగాళ్ళని కూడ పేర్కొన్నది. వారిని అవిశ్వాసులని కూడ పేర్కొన్నది. వారు విశ్వసించిన తరువాత అవిశ్వాసాన్ని అవలంభిస్తారని తెల్పింది కాని ఇలాంటి ఏ దాంబికునికి ఏ విధమైన శిక్షను నిర్ణయించలేదు.

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మతమార్చుకున్న వారిని గూర్చి ఏమని చెప్పారు?. అనే ఆంశాన్ని ఖుర్ఆన్ కరీం బోధనల తరువాత చూసుకున్నచో ఖుర్ఆన్ కరీం అవతరించి వ్యక్తిత్వం చాలా పవిత్రమై, శుభప్రదమైన వ్యక్తిత్వం గల మహానుబావుడిది. వారిని గూర్చి కాన ఖులుఖుహుల్ ఖుర్ఆన్ అని పేర్కొనడం జరిగింది. వారు తమ ఆచరణల ద్వారా ఖుర్ఆన్ కరీం ఆదేశాలను ఆచరించి చూపుతూ ఇతరులకు మార్గదర్శకులుగా నిలిచారు.

హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: “ ఇస్లాం ఖడ్గపు భయంతో వ్యాప్తిచెందినదని మన వ్యతిరేకులు ఎక్కడి నుండి ఎవరి నుండి విన్నారో నాకు తెలియదు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో లా ఇక్రాహ ఫిద్దీన్ అనగా ఇస్లాం ధర్మము విషయంలో బలవంతం లేదు అని తెల్పినాడు.

అల్లామా షోకాని ఇలా తెలిపారు: ఇమాం ఖత్తాబిగారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ధర్మభ్రష్టతను అనుసరించువారిని, జకాత్ చెల్లించుటకు నిరాకరించువారిని గూర్చి అనేక కారణాలను పేర్కొన్న తరువాత ఇలా వ్రాసారు. నిజానికి చూసినచో వీరందరు తిరుగుబాటు దారులు. కాని వీరిని ధర్మభ్రష్టులని ఎందుకు అంటారనగా వీరు కూడ ధర్మభ్రష్టతను అవలంభించిన వారిలో కలిసి పోయారు.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించి వారి జనాజ నమాజ్‌ను కూడ చదివించుతాను. మొదటి ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ బషీర్ షాద్ గారిది. వీరు మాజి మురబ్బి గారు. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. 91వ సంవత్సరాల వయస్సులో వీరు మృతిచెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి తండ్రిగారికి 1926లోనే బైఅత్ చేయు భాగ్యము లభించినది.

రెండవ ప్రస్తావన ముహమ్మద్ సాధీఖ్ గారిది. వీరు రానా అలీం దీన్ గారి కుమారుడు. సియాల్‌కోట్ జిల్లాకు చెందిన మలియానవాల వాస్తవ్యులు. వీరు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మూడవ ప్రస్తావన గౌ॥ డాక్టర్ మహ్మూద్ అహ్మద్ ఖ్వాజా గారిది. వీరు ఇస్లామాబాద్‌కు చెందినవారు. కొన్ని రోజుల క్రితం వీరు 78 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్‌చేశారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 ఏప్రిల్ 2022, (01 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలం నాటి ఉపద్రవాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ ఆంశంను గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తమ రచన సిర్రుల్ ఖిలాఫాలో ఈ విధముగా పేర్కొన్నారు. “ ఇబ్నే ఖుల్దూన్ .... ఇలా వ్రాసారు. “ అరబ్‌కు చెందిన సాధారణ మరియు మధ్య, ఉన్నత వర్గాల వారందరు ఇస్లాంను వదిలి వేశారు. బనూ తే మరియు బనూ అసద్ తెగలవారు తులైహా తెగతో కలిసిపోయారు. అదే విధ ముగా బనూ ఘత్ఫాన్ వారు కూడ ఇస్లాంను వీడినారు. బనూ హవాజన్ వారు ఇస్లాంలో కొనసాగుతూనే జకాత్ చెల్లించడాన్ని నిరకారించారు. బనూ సులైం వారు కూడ ఇస్లాంను వీడినారు. నలువైపుల కూడ ఇంచుమించుగా ఈ పరిస్థితియే కనబడుతుంది. ” ఇబ్నే కసీర్ తన చరిత్రలో ఈ విధముగా వ్రాసారు... అరబ్‌లు ఇస్లాంను వీడినారు. అన్ని తెగలకు చెందిన సాధారణ, మధ్య ఉన్నత వర్గాల వారు కూడ కపట విశ్వాసాన్ని ప్రదర్శించసాగారు. యూదులు, క్రైస్తవులు తమ తలలను గర్వముతో పైకిఎత్తి చూడసాగారు. ముసల్మానులు తమ ప్రవక్త మృతి వలన, తక్కువ సంఖ్య వలన, శత్రువులు అధికముగా ఉండడం వలన వారి పరిస్థితి వర్షపు రాత్రిలో గొర్రెల పరిస్థితిలా మారిపోయింది. ” అనగా భయంతో అందరు ఒకేచోట ప్రోగైనారు. ఆపై అభయం కోసం ఎదురు చూసేవారు. “ ఆ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అబూబకర్ రజితో ఇలా విన్నవించుకున్నారు. ప్రజలు సాధారణముగా ఉసామా రజి సైన్యాన్నే ఇస్లామీయ సైన్యంగా భావిస్తున్నారు. మీరు కూడ పరిస్థితులను చూస్తున్నారు. అరబ్‌లు మీపై తిరుగుబాటు చేస్తున్నారు. కావున మీరు ఈ సైన్యాన్ని ఇక్కడి ముసల్మానుల నుండి దూరం చేయడం సమంజసం కాదు. అందుకు (హ్రజత్ ) అబూబకర్ రజి వారికి ఇలా సమాధానం ఇచ్చారు. నా ప్రాణాలు తన అరచేతిలో పెట్టుకున్న ఆ దైవ ప్రమాణంగా తెల్పుచున్నాను. రాబంధులు నన్ను పీక్కొని తింటాయనే ఖచ్చితమైన సూచనలు నాకు కనిపించిన కూడ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ఉసామా సైన్యాన్ని నేను తప్పకుండా పంపిస్తాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్న నిర్ణయాన్ని నేను మార్చలేను. ” హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి గారి ఒక ఆధారమును ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: “ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత మేము ఏ స్థితికి చేరుకున్నాము అనగా, ఒకవేళ అల్లాహ్ తాలా మాపై అబూబకర్ రజి రూపంలో ఉపకారం చేయనిచో మేము నాశనమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండెను. వారు రజి మమ్ములను బింతుల్ ముఖాజ్ అనగా ఒక సంవత్సరపు ఒంటె, బంతుల్ లిబూన్ అనగా రెండు సంవత్సరాల ఒంటెల జకాత్ వసూలు కోసం యుద్ధం చేస్తాం, అదే విధముగా మేము అరబ్ నగరాలను తూడ్చివేస్తాము, మరణం సంభవించు వరకు మేము అల్లాహ్‌ను ఆరాధిస్తుంటాము అనే ఆంశాలపై ఏకం చేశారు. ”

(సిర్రుల్ ఖిలాఫ ఉర్దూ అనువాదం, పుట 188-189, అనుబంధం, ప్రచురణ నజారత్ ఇషాఅత్)

ఇక్కడ జరుగుచున్న చర్చలో కొన్ని అపోహలు కూడకల్గవచ్చును. వాటిలో ఒకటి ఇస్లాంను వదిలి వేసినచో అందుకు శిక్ష హత్యచేయడమేనా? అనే ఒక ప్రశ్న కూడ తలెత్తుతుంది. ఈ ప్రశ్నకు సంక్షిప్తముగా సమాధానమును ఇస్తాను.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత సుమారు అరబ్ దేశ ప్రజలందరు ఇస్లాంను వీడడం ప్రారంభించారు. కొందరు ఏకంగా పూర్తిగా ఇస్లాంకు తమకు ఎలాంటి సంబంధమే లేనట్లుగా వ్యవహరించసాగారు. కొందరు కేవలం జకాత్‌ను చెల్లించడాన్ని నిరాకరించారు. ఈ పరిస్థితులలో హ్రజత్ అబూబకర్ రజి వీరందరితో యుద్ధం చేశారు. చారిత్రక మరియు జీవిత పుస్తకాలలో

ఇలాంటి వారినందరికి ధర్మభ్రష్టులు అనే పదాన్నే వాడినారు. ఈ కారణం చేతనే తరువాత వచ్చిన జీవిత చరిత్ర రచయితలు, ఉలమాలు పొరపాటు పడ్డారు. లేదా వారు తప్పుడు బోధనలు వ్యాప్తిచెందుటకు కారకులైనారు. అనగా ధర్మభ్రష్టుల శిక్ష మరణం. ఈ కారణం చేతనే హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులైనవారిందరికి వ్యతిరేకముగా జిహాద్ చేశారని, అలాంటి వారందరిని హత్యచేయించారని, కేవలం మరల ఇస్లాంను స్వీకరించిన వారినే విడిచిపెట్టారని పేర్కొంటూ నాటి రచయితలు, చారిత్రక కారులు హజ్రత్ అబూబకర్ రజిను ఖత్మేనబువ్వత్ సిద్ధాంత పరిరక్షకుడిగా, ఒక హీరోగా ప్రదర్శించారు. కాని వాస్తవాన్ని చూసుకున్నచో ఖిలాఫతే రాషిదా కాలంలో ఖత్మేనబువ్వత్ గాని, ఖత్మేనబువ్వత్ యొక్క సిద్ధాంతాం గాని, ఇలా రక్షించాలనే ఆలోచనలు గాని, విధానాలుగాని ఏమి లేకుండెను. కావున ఖత్మేనబువ్వత్‌కు వారి వలన ఏదో ప్రమాదం ముంచుకొస్తుందనో లేదా ధర్మభ్రష్టుల శిక్ష హత్యయే అని ఖడ్గాల ద్వారా వారిని హత్య చేయించలేదు. ఈ అంశానికి చెందిన పూర్తి వివరణ ముందు ప్రస్తావించబడుతుంది. ఇక్కడ మాత్రం వారితో ఎందుకు యుద్ధం చేయవలసి వచ్చింది? అనే అంశంను గూర్చి నేను ప్రస్తావించుతాను. దాని కంటే ముందు పవిత్ర ఖుర్‌ఆన్ గాని, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాని ధర్మభ్రష్టులకు శిక్షగా హత్యచేయడంను లేదా మరేదైన శిక్షను నిర్ధారించారా? లేదా? అనే విషయాన్ని తప్పకుండా తెలియజేయవలసి ఉంది.

ఇస్లామీయ భాషలో ముర్తద్ (ధర్మభ్రష్టులు) అనగా ఇస్లాం ధర్మమును వీడి పోవడం మరియు ఇస్లాంను స్వీకరించిన తరువాత మరల ఇస్లాం నుండి మత మార్పిడి చేసుకోవడం. కాని మనం పవిత్ర ఖుర్‌ఆన్‌ను క్షుణ్ణముగా పరిశీలించి చూసినచో తెలియనదేమనగా, అల్లాహ్ తాలా ఎన్నో చోట్ల ఇలాంటి ధర్మభ్రష్టులను గూర్చి ప్రస్తావించుతూ వచ్చాడు. కాని వారి కొరకు హత్యలను గాని, మరేదైన ప్రాపంచిక శిక్షలను గూర్చి ఎక్కడ ప్రస్తావించలేదు. ఈ క్రమంలోనే నేను కొన్ని సూక్తులను ఉదాహరణగా మీ ముందు చదివి వినిపిస్తున్నాను. మొదటి సూక్తి.

وَمَنۡ يَّرۡتَدِدۡ مِنۡكُمۡ عَنۡ دِيۡنِهٖ فَيَمُتۡ وَهُوَ كَافِرٌ فَاُولٰٓـئِكَ حَبِطَتۡ اَعۡمَالُهُمۡ فِى الدُّنۡيَا وَالۡاٰخِرَةِ‌ۚ وَاُولٰٓـئِكَ اَصۡحٰبُ النَّارِ‌ۚ هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ (البقرة:218)

అనగా ఎవరైన మీలో నుండి తిరోగతుడై తమ ధర్మమును వదిలి అవిశ్వాసిగా మరణించినచో వీరి కర్మలన్నియు ఇహలోకము నందును పరలోకము నందును నిష్ఫలములగును. వీరే నరకాగ్నిలో పడువారు. దానిలో వారు దీర్ఘకాలము వరకు ఉందురు.

ఈ సూక్తిలో మీలో ఎవరైన ధర్మాన్ని వీడి, చివరికి అవిశ్వాసుడిగానే మరణించినచో అనే పదాలను వాడటం జరిగింది. దీని ద్వారా మతం మారినవారికి శిక్ష మరణం కాదు అని తెలుస్తుంది. ఎందుకనగా ఒకవేళ అతని శిక్ష హత్యచేయ బడడమే అయినచో మతం మారినవాడు చివరికి అవిశ్వాస స్థితిలో మరణించినచో అనే పదాలు వాడబడేవి కావు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا مَنۡ يَّرۡتَدَّ مِنۡكُمۡ عَنۡ دِيۡنِهٖ فَسَوۡفَ يَاۡتِى اللّٰهُ بِقَوۡمٍ يُّحِبُّهُمۡ وَيُحِبُّوۡنَهٗۤ ۙ اَذِلَّةٍ عَلَى الۡمُؤۡمِنِيۡنَ اَعِزَّةٍ عَلَى الۡكٰفِرِيۡنَ يُجَاهِدُوۡنَ فِىۡ سَبِيۡلِ اللّٰهِ وَلَا يَخَافُوۡنَ لَوۡمَةَ لَاۤئِمٍ‌ ؕ ذٰ لِكَ فَضۡلُ اللّٰهِ يُؤۡتِيۡهِ مَنۡ يَّشَآءُ‌ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيۡمٌ (المائدة:55)

అనగా ఓ విశ్వాసులారా! మీలో నుండి ఎవడేని తమ ధర్మమును విడిచిపెట్టి వెనుదిరిగినచో (దానికి బదులుగా) అల్లాహ్ తప్పక అతడు ప్రేమించు మరొక జాతిని తెచ్చును. వారు అతనిని ప్రేమించురు. వారు విశ్వాసుల పట్ల దయకల్గి ఉందురు. అవిశ్వాసుల పట్ల కఠినముగా ప్రవర్తింతురు. వారు అల్లాహ్ మార్గములో కష్టనష్టములను ఎదుర్కొను వారై అపనిందలు చేయువాని నిందలకు భయపడిన వారై యుందురు. ఇది అల్లాహ్ అనుగ్రహము అతడు కోరిన వానికి అనుగ్రహించును. అల్లాహ్ సర్వవర ప్రదాత, సర్వజ్ఞుడు. (మాఇదా:55)

ఇక్కడ కూడ మత మార్పిడికి పాల్పడిన వారిని గూర్చి ప్రస్తావించుతూ అలాంటి వారికి బదులుగా అల్లాహ్ తాలా జాతులకు జాతులను మీకు అనుగ్రహిస్తాను అని విశ్వాసులకు శుభవార్తను అందించడం జరిగింది. అంతేగాని ఎక్కడ కూడ మతమార్పిడికి గురైన వారిని హత్య చేయండి అనిగాని లేదా ఫలాన ఫలాన శిక్షలు విధించండి అని తెలుపలేదు.

అదే విధముగా అన్ని రకాల అనుమానాలు, సంశయాలతో కూడిన ప్రశ్నలకు దీటైన సమాధానంను ఇచ్చు మరొక సూక్తి అన్నిసా అధ్యాయములో గలదు. అందులో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు.

اِنَّ الَّذِيۡنَ اٰمَنُوۡا ثُمَّ كَفَرُوۡا ثُمَّ اٰمَنُوۡا ثُمَّ كَفَرُوۡا ثُمَّ ازۡدَادُوۡا كُفۡرًا لَّمۡ يَكُنِ اللّٰهُ لِيَـغۡفِرَ لَهُمۡ وَلَا لِيَـهۡدِيَهُمۡ سَبِيۡلًا (النساء:138)

అనగా, ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాసరహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొందించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరైన మార్గమూ చూపడు.

విశ్వాసరహితుల శిక్ష హత్య కాదని ఎంతో స్పష్టముగా ఇక్కడ తెలుపబడింది. ఈ అనువాదమే మన లెక్చర్స్‌లో కూడ లభిస్తుంది. కొంత మంది విశ్లేషకులు కూడ పై భావాన్నే వివరించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబెహ్ రహ్మ గారు పై సూక్తిని తమ అనువాదంలో కొందిగా విశ్లేషించారు. ఆ విశ్లేషణ ఈ విధముగా గలదు: “విశ్వాసి అయిన తరువాత తిరిగి అవిశ్వాసియైనచో అతనికి శిక్ష హతమార్చుట అని పేర్కొనడంను ఈ సూక్తి త్రోసిపుచ్చుతుంది. ఒకడు అవిశ్వాసిగా మారి, మరల విశ్వాసి అయ్యి, తరువాత అవిశ్వాసరహితునిగా మారి, ఆ తరువాత విశ్వసించి, మరల అవిశ్వాసిగా మారినచో వానిని గూర్చి తీర్పు చేయు అధికారము అల్లాహ్‌కే చెందును. అవిశ్వాసిగా మరణించినచో అతడు తప్పక నరకవాసుడగును. అవిశ్వాసిగా మారిన వారి శిక్ష హతమార్చుటయే అయినచో అతడు విశ్వాసి అయ్యి మరల అవిశ్వాసిగా మారే ప్రశ్నయే పుట్టదేకాదు.

(ఖుర్‌ఆన్ కరీం, ఉర్దూ అనువాదం, హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ రహ్మహుల్లాహ్ తాలా పుట 158 అనుబంధం)

ఇదియే గాకుండా పవిత్ర ఖుర్‌ఆన్‌లో మరికొన్ని సూక్తులు కూడ గలవు. అవి కూడ అవిశ్వాసుడి శిక్ష హతమార్చడమే అను వాదనను పూర్తిగా త్రోసిపుచ్చు తున్నాయి. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు:

وَقُلِ الۡحَـقُّ مِنۡ رَّبِّكُمۡ‌ فَمَنۡ شَآءَ فَلۡيُؤۡمِنۡ وَّمَنۡ شَآءَ فَلۡيَكۡفُرۡ‌ ۚ اِنَّاۤ اَعۡتَدۡنَا لِلظّٰلِمِيۡنَ نَارًا ۙ اَحَاطَ بِهِمۡ سُرَادِقُهَا‌ ؕ وَاِنۡ يَّسۡتَغِيۡثُوۡا يُغَاثُوۡا بِمَآءٍ كَالۡمُهۡلِ يَشۡوِى الۡوُجُوۡهَ‌ ؕ بِئۡسَ الشَّرَابُ ؕ وَسَآءَتۡ مُرۡتَفَقًا (الكهف:30)

అనగా ఇట్లనుము:“ మీ ప్రభువు వైపు నుండి యున్నచో అదే సత్యమైనది. కనుక కోరిన వాడు విశ్వసించవచ్చును. కోరిన వాడు నిరాకరించవచ్చును. నిశ్చయముగా మేము అన్యాయుల కొరకు అగ్నిని సిద్ధపరిచి యున్నాము. దాని గోడలు వారిని చుట్టుకొనును. వారు నీరడిగినచో వారికి కరిగిన తగరముల వలే నఱున్న నీరివ్వబడును. అది వారి ముఖములను కాల్చియేయును. ఎంత దృష్టమైన ద్రవమో! ఎంత దృష్టమైన నివాసమో!.

ధర్మము విషయములో ఎలాంటి బలవంతం ఉండదు అనే విషయాన్ని తెల్పుచూ ఇలా ఆదేశించాడు: لَاۤ اِكۡرَاهَ فِى الدِّيۡنِ‌ۙ قَد تَّبَيَّنَ الرُّشۡدُ مِنَ الۡغَىِّ‌ۚ فَمَنۡ يَّكۡفُرۡ بِالطَّاغُوۡتِ وَيُؤۡمِنۡۢ بِاللّٰهِ فَقَدِ اسۡتَمۡسَكَ بِالۡعُرۡوَةِ الۡوُثۡقٰى لَا انْفِصَامَ لَهَا‌ ؕ وَاللّٰهُ سَمِيۡعٌ عَلِيۡمٌ (البقرة:257)

అనగా: మతములో ఎట్టి నిర్బంధము ఉండరాదు. నిశ్చయముగా దోషము నుండి విడవడి గుణము స్పష్టముగా కనిపించుచున్నది. దుర్నీతుల మాటలకు లోబడని వాడు, అల్లాహ్ యందు విశ్వాసమున్నవాడు నిశ్చయముగా వీడని గట్టి పట్టు, పట్టుకొన్నవాడు. అల్లాహ్ సర్వ శ్రవణ సమర్థుడు, సర్వజ్ఞుడు. (బఖ్రహ్:257)

ఖుర్‌ఆన్ కరీం యొక్క కొన్ని సూక్తులను ఉదాహరణలుగా పేర్కొనడం జరిగింది. వీటిద్వారా ధర్మములో విషయంలో ఎలాంటి నిర్బంధము గాని, కఠినత్వమును గాని, శిక్షలు గాని విధించబడుటను త్రోసిపుచ్చడం స్పష్టమవుచున్నది. పైగా మతం మార్పిడి చేందు వారిని ప్రస్తావించి కూడ వారికి ఎలాంటి శిక్షను నిర్ణయించకపోవడం అనేది మతం మార్పిడి చెందువారికి శారీరకముగా గాని, ప్రాపంచిక పరముగా గాని ఎలాంటి శిక్షను ఇస్లామీయ ధర్మశాస్త్రము విధించలేదని మనకు మార్గదర్శనం చేయబడింది.

ఈ ఖుర్‌ఆన్ బోధనలు మరియు సిద్ధాంతాలను ఆధారము చేసుకొని ఇక బలాన్ని చేకూర్చు అంశమేమనగా, ఖుర్‌ఆన్ కరీంలో అనేక చోట్ల దాంబికులను గూర్చి ప్రస్తావించడం జరిగింది. అంతేగాకా అవిశ్వాసుల దుష్టత్వాల కంటే దాంబికుల దుష్టత్వాలను గూర్చియే అధికముగా ప్రస్తావించినది. వారిని కపట మోసగాళ్ళని కూడ పేర్కొన్నది. వారిని అవిశ్వాసులని కూడ పేర్కొన్నది. వారు విశ్వసించిన తరువాత అవిశ్వాసాన్ని అవలంభిస్తారని తెల్పింది కాని ఇలాంటి ఏ దాంబికునికి ఏ విధమైన శిక్షను నిర్ణయించలేదు. అంతేగాకా ఏ దాంబికునికి అతని దాంబికత్వం వలన శిక్షించినట్లుగా ఇస్లామీయ చరిత్రలో ఎక్కడ కూడ ఎలాంటి ఆధారం కనబడదు. ఈ క్రమంలోనే దాంబికులను గూర్చి ఖుర్‌ఆన్ కరీం ఈ విధముగా తెల్పుతుంది.

قُلۡ اَنۡفِقُوۡا طَوۡعًا اَوۡ كَرۡهًا لَّنۡ يُّتَقَبَّلَ مِنۡكُمۡ‌ ؕ اِنَّكُمۡ كُنۡتُمۡ قَوۡمًا فٰسِقِيۡنَ ۝ وَمَا مَنَعَهُمۡ اَنۡ تُقۡبَلَ

مِنۡهُمۡ نَفَقٰتُهُمۡ اِلَّاۤ اَنَّهُمۡ كَفَرُوۡا بِاللّٰهِ وَبِرَسُوۡلِهٖ وَلَا يَاۡتُوۡنَ الصَّلٰوةَ اِلَّا وَهُمۡ كُسَالٰى وَلَا يُنۡفِقُوۡنَ اِلَّا وَهُمۡ كٰرِهُوۡنَ○(التوبۃ:53-54)

అనగా నీవు ఇట్లనుము: మీరు ఆనందముతో గాని, ద్వేషముతో గాని ఖర్చు చేసినను ఎన్నడు మీతో స్వీకరించబడదు. నిశ్చయముగా మీరు ఒక నేర చరిత గల జాతి వారు. వారు అల్లాహ్‌ను అతని ప్రవక్తను నిరాకరించడమే గాకా వారు ప్రార్థన (నమాజ్) కొరకు వచ్చినను ఆలసత్వమును ప్రదర్శించుదురు. ఖర్చు చేసినను ఇష్టముతో ఖర్చు చేయుదురు. ఇవియే తప్ప వారికి వారి ధనము స్వీకృతి నుండి ఆపినదేమియును లేదు.

ఈ సూక్తిలో దాంబికులను మోసగాళ్ళుగా మరియు అల్లాహ్‌ను అతని సందేశహరుడిని తిరస్కరించువారిగా పేర్కొనడం జరిగింది. అంతేగాకా వారి అవిశ్వాస తీవ్రతను గూర్చి ఇంకా ఈ విధముగా ఈ సూక్తి పేర్కొనబడింది. అనగా يَحۡلِفُوۡنَ بِاللّٰهِ مَا قَالُوۡا ؕ وَلَقَدۡ قَالُوۡا كَلِمَةَ الۡكُفۡرِ وَكَفَرُوۡا بَعۡدَ اِسۡلَامِهِمۡ وَهَمُّوۡا بِمَا لَمۡ يَنَالُوۡا ۚ وَمَا نَقَمُوۡۤا اِلَّاۤ اَنۡ اَغۡنٰٮهُمُ اللّٰهُ وَرَسُوۡلُهٗ مِنۡ فَضۡلِهٖ ۚ فَاِنۡ يَّتُوۡبُوۡا يَكُ خَيۡرًا لَّهُمۡ ۚ وَاِنۡ يَّتَوَلَّوۡا يُعَذِّبۡهُمُ اللّٰهُ عَذَابًا اَلِيۡمًا ۙ فِى الدُّنۡيَا وَالۡاٰخِرَةِ ۚ وَمَا لَهُمۡ فِى الۡاَرۡضِ مِنۡ وَّلِىٍّ وَّلَا نَصِيۡرٍ (التوبۃ:74)

అనగా : వారు అనలేదని, వారు అల్లాహ్ ప్రమాణములు చేయుదురు. నిజమునకు వారు ఇస్లామ్‌ను అవలంభించిన తరువాత, అవిశ్వాసులై, వారు నిశ్చయముగా అవిశ్వాస మాట మాటలాడిరి. వారు పొందని కోరికలు కోరియుండిరి. అల్లాహ్ అతని ప్రవక్తలు వారికి (విశ్వాసులకు) తమ అనుగ్రహముతో ధనవంతులు చేసినందుఅకు వారు వారితో శత్రుత్వము చేసిరి. కనుక ప్రశ్చత్తపులై క్షమాపణ కోరినచో వారికి మంచి జరుగును. వారు తిరోహితులైనచో వారిని అల్లాహ్ ప్రపంచములో , పరలోకములో దు:ఖకరమైన శిక్ష ను విధించును. వారికి మెత్తము భూమిలో మిత్రుడు గాని, సహాయకుడు గాని ఎవడుండడు. (తౌబహ్:74)

అదే విధముగా తౌబహ్ ఆధ్యాయపు 66వ సూక్తిలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. మీరు విశ్వాసమును అవలంభించిన తరువాత అవిశ్వాసులైనారు. అనగా لَا تَعۡتَذِرُوۡا قَدۡ كَفَرۡتُمۡ بَعۡدَ اِيۡمَانِكُمۡ ఎలాంటి సాకును చెప్పకుము. లా తఅతజితూ ఖద్ కఫర్‌తుం బఅద ఈమానికుం ఎలాంటి సాకును చెప్పకుము. నిశ్చయముగా మీరు విశ్వాసంను అవలంభించిన తరువాత అవిశ్వాసులైనారు.

అదే విధముగా దాంబికులను గూర్చి ఒక అధ్యాయమే అవతరించినది. అందులో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. اِتَّخَذُوۡۤا اَيۡمَانَهُمۡ جُنَّةً فَصَدُّوۡا عَنۡ سَبِيۡلِ اللّٰهِ ؕ اِنَّهُمۡ سَآءَ مَا كَانُوۡا يَعۡمَلُوۡنَ○ذٰلِكَ بِاَنَّهُمۡ اٰمَنُوۡا ثُمَّ كَفَرُوۡا فَطُبِعَ عَلٰى قُلُوۡبِهِمۡ فَهُمۡ لَا يَفۡقَهُوۡنَ○(المنافقون:3-4)

అనగా: వారు తమ ప్రమాణములను ఢాలుగా చేసుకొని ఉన్నారు. కనుక వారు అల్లాహ్ మార్గము నుండి అపుదురు. వారు చేయు కార్యములన్నియు నిశ్చయముగా చాలా దుష్టమైనవి. వారు విశ్వసించిన తరువాత నిరాకరించి నందులకు ఇట్లగును. వారి హృదయముపై ముద్ర వేయబడును. కనుక వారు అర్థము చేసుకొనరు. ఇక్కడ కూడ వారు విశ్వసించిన తరువాత మరల అవిశ్వాసులు అవుతారని పేర్కొనడం జరిగింది. కాని అలాంటి వారి కోసం ఎలాంటి శిక్షను నిర్ణయించలేదు, కాగా వారిని ఏ విధముగాను శిక్షించలేదు.

మొత్తానికి ఇలాంటి అనేక సూక్తులు గలవు. వాటిలో ఇలాంటి దాంబికులు ముందుగా విశ్వసించుతారని, ఆ తరువాత బహిరంగముగానే అవిశ్వాసమును అవలంభిస్తారని కూడ ప్రస్తావించడం జరిగింది. ఇలాంటి వారిని మోసగాళ్ళని, అవిశ్వాసులని, ధర్మభ్రష్టులని పేర్కొనడం జరిగింది. కాని వీరి శిక్ష వీరిని హత్య చేయడం లేదా మరొకటని ఎక్కడ నిర్ణయించలేదు.

ఆং హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మతమార్చుకున్న వారిని గూర్చి ఏమని చెప్పారు?. అనే ఆంశాన్ని ఖుర్ఆన్ కరీం బోధనల తరువాత చూసుకున్నచో ఖుర్ఆన్ కరీం అవతరించి వ్యక్తిత్వం చాలా పవిత్రమై, శుభప్రదమైన వ్యక్తిత్వం గల మహానుబావుడిది. వారిని గూర్చి కాన ఖులుఖుహుల్ ఖుర్ఆన్ అని పేర్కొనడం జరిగింది. వారు తమ ఆచరణల ద్వారా ఖుర్ఆన్ కరీం ఆదేశాలను ఆచరించి చూపుతూ ఇతరులకు మార్గదర్శకులుగా నిలిచారు. అంతటి పావనమైన మహాత్ముడు మతం మార్చుకున్న వారిని గూర్చి ఏమన్నారో చేద్దాం.

సహి బుఖారిలో పేర్కొనబడిన ఈ ఘటన కూడ మతం మారిన వారిని కేవలం మతం మారినందునే శిక్షించినట్లుగా లేదని ఆనాటి తీర్పు చెబుతున్నది. అట్టి హదీస్ పదాలు ఈ విధముగా ఉన్నాయి. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా తెలిపారు: ఒక గ్రామీణుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇస్లాంను స్వీకరిస్తూ హుజూర్ (స)తో బైఅత్ చేశాడు. మరుసటి రోజు ఆ గ్రామీణుడికి మదీనాలోనే జ్వరం వచ్చింది. అందుకు అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సన్నిధికి మరల వచ్చి నా బైఅత్‌ను నాకు తిరిగి ఇవ్వండి అని అడిగాడు. మరల రెండోసారి కూడ వచ్చి నా బైఅత్‌ను నాకు తిరిగి ఇవ్వండి అని అడిగాడు. కాని హుజూర్ (స) మూడు సార్లు అతని విన్నపాన్ని తిరస్కరించారు. అతనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఆ తరువాత ఆ గ్రామీణుడు మదీనా నుండి వెళ్ళిపోయాడు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మదీనా ఒక భట్టి వంటింది. అది మలినమును దూరం చేస్తుంది. అసలైన, పవిత్రమైన దానిని ప్రత్యేకతతో కాపాడుతుంది.

(సహి బుఖారిచ కితాబుల్ ఫజాయిల్ అల్ మదీనతు బాబున్ అల్ మదీనతు తన్‌ఫీల్ ఖబస, హదీస్ 1883)

హజ్రత్ మౌలాన షేర్ అలీ గారు రజి తమ రచన “ ఖత్‌లే ముర్తద్ అవుర్ ఇస్లాం ” (ఇది వారి పుస్తకం, దీనిని వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి పర్యవేక్షణలో రచించారు) ఈ పుస్తకంలో వారు హదీస్‌ను పొందుపర్చి ఆ తరువాత ఇలా వ్రాసారు. ఆ వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలోకి పదే పదే రావడం అనేది తెల్పునదేమనగా మతం మారిన వారి శిక్ష హత్య చేయడం కాదు. లేనిచో అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద పదే పదే ఎన్నడు వచ్చేవాడు కాదు. పైగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పారిపోవుటకు ప్రయత్నించేవాడు. అంతకు మించి అతడు మతంను మార్చుకున్న విషయాన్ని కూడ ఎవరికి తెలియకుండా జాగ్రత పడేవాడు. మరల వారు ఇలా వ్రాసారు: మత మార్పిడిని అడ్డుకోవడానికి ఇస్లామీయ ధర్మశాస్త్రము మతం మారిన వారిని హత్యచేయుటకు అనుమతించినదని, ఈ అనుమతి యొక్క ముఖ్యోద్దేశం ప్రజలు ఇస్లాంను వీడి వెళ్ళకుండా తప్పని పరిస్థితిలో అడ్డుకోవడమే అని మనకు చెబుతారు. ఒకవేళ ఇది సరైన ఉద్దేశమే అయినచో మరి పదే పదే తమ సన్నిధికి వచ్చిన వ్యక్తిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకు హెచ్చరించలేదు?. ఇస్లాంను వీడినచో మరణమే అతని శిక్షగా గుర్తుంచుకొమ్మని ఆ వ్యక్తికి ఎందుకు తెలుపలేదు?. అదే విధముగా ఒకవేళ నీవు ఇస్లాంను వీడినచో నీవు హత్య చేయబడుతావు అని ఎందుకు తెలుపలేదు?. వాస్తవానికి చూసినచో అతడు పదే పదే ఇస్లాంను వీడుటను బహిరంగముగానే ప్రకటించసాగాడు. మతం మార్చుకొని వెళ్ళిపోతాడనే భయం కూడ ఉన్నది. అలాంటి పరిస్థితులలో అతడు మాతం మార్చుకొని పారిపోతున్నప్పుడు పట్టుకొని శిక్షించుటకు ధర్మ శాస్త్రం ప్రకారం అతనిని శిక్షించుటకు అతనిపై ఎందుకు కాపాల దారులను నియమించలేదు. ఒకవేళ నీవు ప్రాణాలను కాపాడుకోవాలను కున్నచో ఇస్లాంను వీడవద్దు అని అనుచరులలో ఏ ఎక్కరు కూడ అతనిని ఎందుకు హెచ్చరించలేదు?. ఆ నగరంలో ఎవరైన ఇస్లాంను స్వీకరించి ఆ తరువాత మతం మార్చుకున్నచో అతని పట్టుకొని వెంటనే హత్య చేయు ఆనవాయితి కొనసాగుతూనే ఉంటుంది కదా!. ఏది ఏమైన ఆ గ్రామీణుడు పదే పదే ఇస్లాంను వీడినట్టు ప్రకటించు కోవడం, అందుకోసం అతడు పదే పదే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి రావడం, అతడు మతం మారుచున్న ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ఏ విధముగా హెచ్చరించకపోవడం, చివరికి అనుచరులు కూడ అతనికి మరణశిక్షను గూర్చి తెలుపకపోవడం, ఎలాంటి అవరోదాలు లేకుండానే అతడు మదీనా నుండి సాధారణ వ్యక్తి వలే వెళ్ళిపోవడం వంటి చర్యలన్ని ఇస్లాంలో మతం మారినచో ఎలాంటి శిక్షను ధర్మ శాస్త్రం విధించలేదని తెల్పుటకు నిలువెత్తు నిదర్శనాలుగా చెప్పుకోవచ్చును. ఆ వ్యక్తి వెళ్ళిపోయిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హర్షంను వ్యక్తం చేయడం, ఆపై మదీనా ఒక భట్టి వంటింది, అది అమూల్యమైన ఖనిజాలనుండి మలినాలను గుర్తించి వేరుచేస్తుందని తెలుపడం వంటివి ఒక వ్యక్తిని బలవంతముగా ఇస్లాంలో కొనసాగించు మరియు ప్రజలను బలవంతముగా ఇస్లాంను వీడకుండా చూడడం వంటి విధానాలకు హుజూర్ (స) వ్యతిరేకులు అని ఎంతో స్పష్టముగా తెలుస్తున్నది. ఒకవేళ అపవిత్రమైన వ్యక్తి ముస్లిం సమాజం నుండి వేరుపడి విడిపోయినచో అతని పట్ల హుజూర్ (స) అయిష్టతను వ్యక్త పర్చవారు కాదు. ఆ వ్యక్తిని అతని ఇష్టానికి భిన్నముగా బలవంతముగా ఇస్లాంలో కొనసాగించుటకు కూడ ప్రయత్నించేవారు కాదు. ఒక విధముగా చెప్ప దలచినచో అలాంటి వ్యక్తి వెళ్ళిపోవడం హుజూర్ (స) దృష్టిలో ముత్యం నుండి మలినం దూరమైనట్లే. ఏ వ్యక్తి అయినా ఒకసారి ఇస్లాంను స్వీకరించినచో అన్ని ప్రయత్నాల ద్వారా అతనిని బలవంతముగా ఇస్లాంలోనే ఉండేటట్లు చేయడం, ఒకవేళ అతడు ఏ విధముగా వినుటకు సిద్ధముగా లేనిచో అతనిని హత్య చేయడం, ఇతరులకు గుణపాఠంగా చూపడమే హుజూర్ (స) గారి విధానమైనచో ఆ

గ్రామీణుడు వెళ్ళిపోయినందుకు హుజూర్ (స) కోపగించుకునేవారు, అతనిని ఎందుకు వెళ్ళనిచ్చారు?, అతనిని పట్టుకొని హత్యచేస్తామని ఎందుకు భయపెట్టలేదు? అని అనుచరులను కోపగించుకునేవారు. ఆపై పరుగెత్తుకెళ్ళి ఆ దుష్టుడిని పట్టుకొని రండి, అతనికి మరణ శిక్ష విధించండి అని ఆదేశించేవారు. కాని హుజూర్ (స) అలా చేయకపోవడమే గాకుండా ఇతర పదాలలో అతడు వెళ్ళిపోవడమే మంచిది అయినది. అతడు ముసల్మానులలో ఉండుటకు అర్హుడు కాడు, అల్లాహ్ తాలాయే అతనిని తన స్వహస్తాలతో మన నుండి దూరం చేశాడు అని పలికారు. మొత్తానికి ఆ గ్రామీణుడి వ్యవహారం ఇస్లాంను వీడిన వారిని హత్యచేయమని ఇస్లాం ధర్మం ఆదేశించలేదని, ముసల్మానులలో ఇలాంటి పరంపరయే లేదని, కేవలం ఇస్లాంను వీడినందుకే వీడిన వారిని ముసల్మానులు హత్య చేసేవారు కాదని స్పష్టమైన, ఖచ్చితమైన ఆధారాలనిస్తుంది.

(ఖత్లే ముర్తద్ అవుర్ ఇస్లాం, రచయిత మౌల్వీ షేర్ అలీ గారు పుట 109-111, ప్రచురణ 1925)

మతం మారిన వారి కోసం ఎలాంటి శిక్షలు విధించలేదనే అంశానికి చెందిన రెండవ ఆధారమేమనగా, హుదేబియా ప్రాంతంలో మక్కాకు చెందిన అన్యారాధులతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసుకున్న ఒప్పందం. హుదేబియా ఒప్పందంను గూర్చి ఆంశపు హదీస్‌లో ఈ విధముగా పేర్కొనబడింది. ఆ హదీస్‌ను బరాఅ బిన్ ఆజిబ్ ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా రోజున అన్యారాధులతో మూడు విషయాలపై ఒప్పందం చేసుకున్నారు. మొదటి షరతు: ఒకవేళ అన్యారాధులలో ఎవరైన ఇస్లాంను స్వీకరించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చినచో హుజూర్ (స) అట్టి ముసల్మానుడిని తిరిగి మక్కావారికి అప్పగించెదరు. రెండవ షరతు: ఒకవేళ ఏ ముసల్మానుడైన ఇస్లాంను వీడి అన్యారాధనను ఎంచుకున్నచో అతనిని మరల ముసల్మానులకు అప్పగించడం కుదరదు.

(సహి బుఖారి, కితాబుల్ స్సులహ్, బాబు స్సుల్హి మఅల్ ముష్రికీన్, హదీస్ 2700)

ఆ ఒప్పందంలోని రెండవ షరతు ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా మతం మార్చుకున్న వారి కోసం ఎలాంటి ధర్మశాస్త్రమైన శిక్షలు నిర్ణయించబడలేదు. ఒకవేళ మత మార్పిడి చేసుకున్న వారి విషయంలో ఇస్లామీయ ధర్మశాస్త్రము మరణ శిక్షను నిర్ణయించినచో , ధర్మ శాస్త్రమునకు భిన్నముగా హుజూర్ (స) అన్యారాధులతో ఎన్నడు రెండవ షరతును అనుసరించి ఒప్పందం చేసుకునేవారు కాదు. ఇవియే గాకుండా ఎన్నో ఘటనలు చోటు చేసుకున్నాయి. వాటి ద్వారా కూడ స్పష్టముగా మనకు తెలియునదేమనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన కాలంలోనే అనేకులు ఇస్లాంను వీడినారు. కాని కేవలం వారు ఇస్లాంను వీడినందులకే గాకుండా ఆం ఇస్లాంను వీడడంతోపాటు యుద్ధానికి కాలు దువ్వడం, తిరుగుబాటు చేయడం వంటి చర్యలకే వారిని శిక్షించారు.

హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి గారు పవిత్ర ఖుర్ఆన్‌కు చెందిన మరొక సూక్తి ద్వారా కూడ ఈ సమస్యకు పరిష్కారంను చూపారు. అనగా వమా అల ర్రసూలి ఇల్లల్ బాలాఘుల్ ముబీన్ లో ఖడ్గంతో గాకుండా ప్రచారాన్ని అస్త్రంగా మల్చుకోవడమే ఉత్తమమైన మార్గం అని సూచించడమైనది. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం కూడ ఈ విధానాన్నే అనుసరించారు. వారి కాలపు ప్రజలకు కూడ ఈ విధానంనే అనగా మన ఈ ప్రవక్త పని కేవలం సందేశాన్ని అందించడమే గాని ఖడ్గంతో బలవంతంగా ఒప్పించడం కాదని అల్లాహ్ సూచించాడు. పవిత్ర ఖుర్ఆన్ యొక్క సారంశాం కూడ ఇదే. ఆధారాలతో విషయాన్ని స్వీకరింపజేయడమే ధార్మికుల కర్తవ్యం.

అంతేగాని బలవంతముగా ఒప్పించడం ధార్మికుల కర్తవ్యం కాదు. కాని విచారకరం ఏమిటనగా నేటి వరకు ప్రపంచీకులు ఈ సమస్యను అర్థం చేసుకోలేక పోయారు. పైగా ముసల్మానులు కూడ మతం మార్చుకున్నవారి శిక్ష మరణమే అని భావించుకోసాగారు." హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: " సాధారణముగా చూసినచో ఒకరి సిద్ధాంతం అది సరైనదే అయినా, సరి కాకపోయినా ఒక ముసల్మానుడు తన మతాన్ని సత్యమైనదిగా విశ్వసించినట్లే ఆ సిద్ధాంతాన్ని అనుసరించువారు కూడ దానిని సత్యముగానే భావిస్తుంటారు. క్రైస్తవ సిద్ధాంతం సరిగాలేకపోయినా కూడ ప్రపంచంలో ఉన్న అత్యధిక క్రైస్తవులు క్రైస్తవాన్ని ఏమని భావిస్తారు?. ఖచ్చితముగా వారు సత్యమైన ధర్మముగానే భావిస్తుంటారు. హైందవ ధర్మం నేడు పూర్తి స్థాయిలో సత్యవంతముగా లేదు. కాని ప్రపంచంలో ఉన్న హైందవులందరు తమ మతాన్ని ఏ విధముగా భావిస్తుంటారు?. ఖచ్చితముగా వారు సత్యధర్మముగానే భావిస్తుంటారు. అదే విధముగా నేటి కాలంలో యూదుల మతం కూడ నిజాయితిగా లేదు. కాని ప్రపంచంలో ఉన్న యూదులు తమ మతాన్ని ఏవిధముగా భావిస్తుంటారు?. ఖచ్చితముగా సత్యమైనదిగానే భావిస్తుంటారు. కావున ఒక వ్యక్తి తన మతాన్నే సత్యమైనదిగా విశ్వసించి, ఇతరుల మతాన్ని అసత్యమైనదిగా భావించినందులకే వారిని హత్య చేయడం సమంజసమే అని ఆలోచించినచో ఈ విధానాన్నే అనుసరిస్తూ ఒక క్రైస్తవుడు తన దేశంలో ఉన్న ముసల్మానుడిని హత్య చేయుటకు హక్కు ఎందుకు ఉండదు?. ఒక హైందవుడికి ఇతర మతస్తులను బలవంతంగా తమ మతంలోకి మార్చుకునే హక్కు గాని లేదా హత్య చేయు హక్కుగాని ఎందుకు ఉండదు?. చైనాలో ఉన్నటు వంటి కన్ఫ్యూషస్ మతస్తులకు అన్యమతస్తులను బలవంతముగా తమ మతంలోకి మార్చుకొను హక్కు ఎందుకు ఉండదు?. ఫల్పాయిన్ లో నేటికి సుమారు 15 నుండి 20 వేల ముసల్మానులు ఉన్నారు" హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రసంగ కాలం నాటి విషయం ఇది, నేడు ఇంకా ఎక్కువగా ఉండవచ్చును. " అక్కడి ముసల్మానులను బలవంతముగా క్రైస్తవులుగా మార్చుకునే హక్కు క్రైస్తవులకు ఎందుకు ఉండకూడదు?. అమెరికాలో ఉంటున్న ముసల్మానులను అక్కడి క్రైస్తవులు ఎందుకు బలవంతముగా క్రైస్తవులుగా మార్చుకోకూడదు?. అదే విధముగా రష్యా ప్రభుత్వానికి తన దేశస్తులను క్రైస్తవులుగా గాని లేదా కమ్యూనిస్టులుగా గాని మార్చుకునే హక్కు ఎందుకు ఉండదు?. ఒకవేళ ముసల్మానులు అన్యమతస్తులను బలవంతముగా ముస్లింగా మార్చే హక్కును కల్గియున్నచో అన్యమతస్తులు కూడ ఆ హక్కునే కల్గియుంటారనేది వివేకమైన ఆధారం. ఈ హక్కును కొనసాగించడం వలన ప్రపంచంలో శాంతియుత వాతవరణం నెలకొని ఉంటుందా?.

ఈ హక్కును కొనసాగిస్తూ మీరు మీ కుమారులతో గాని, మీ భార్యలతో గాని ఈ విధానం సరైనదే అని చెప్పగలరా?. అనగా ముసల్మానులను బలవంతముగా క్రైస్తవులుగా మార్చుకునే హక్కు క్రైస్తవులకు ఉన్నదని, క్రైస్తవులను బలవంతముగా ముసల్మానులుగా మార్చుకునే హక్కు ముసల్మానులకు ఉన్నదని, హన్ఫీలందరీని షియ్యాలుగా మార్చుకునే హక్కు ఈరానీయులకు ఉన్నదని, అందరిని సున్నీలుగా మార్చుకునే హక్కు హన్ఫీలకు ఉన్నదని చెప్పగలరా?. నిజానికి ఇది వివేకరహిత వాదన. ఏ మానవుడు కూడ ఈ విధానాన్ని ఒక్కక్షణం కోసం కూడ అంగీకరించడడు. పూర్వ ప్రవక్తలకు చెందిన జాతులు తరువాత వచ్చిన దైవసందేశాన్ని స్వీకరించకుండా నిరాకరించినప్పుడు అల్లాహ్ తాలా వారిని ఉద్దేశించి కేవలం అనుల్‌జిముకుమూహా వ అన్‌తుం లహా కారిహూన్ (హూద్ :29) అని మాత్రమే హెచ్చరించాడు. అనగా ఒకవేళ మార్గదర్శకంను పొందుటకు సిద్ధముగా లేనిచో మేము కూడ మీకు బలవంతముగా మార్గదర్శకం చేయము. కాని విచారకరమైన విషయమేమనగా, నేటి కాలంలో ఈ సూత్రాన్ని కూడ నిరాకరించు వారు కూడ అధికముగా ఉన్నారు. " నేడు కూడ మనం చూస్తూనే ఉన్నాము. ముసల్మానులలో అధికుల పరిస్థితి ఈ విధముగానే ఉన్నది. " ఒకవేళ ప్రపంచీకులు ఆంశాన్ని అర్థం చేసుకున్నచో ఖచ్చితముగా ధార్మిక, రాజకీయ పరమైన వ్యవహారములలో దోపిడి, దౌర్జన్యమే ఉండదు. ప్రజలు కూడ తమ సిద్ధాంతాన్ని బలవంతముగా అన్యులకు అంటించరు, అదే విధముగా తమ దేశ రాజకీయ వ్యవస్థలను అన్యదేశాలలో కోనసాగింపజేయుటకు ఒత్తిడిని తీసుకరారు. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 606-607)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: " ఇస్లాం ఖడ్గపు భయంతో వ్యాప్తిచెందినదని మన వ్యతిరేకులు ఎక్కడి నుండి ఎవరి నుండి విన్నారో నాకు తెలియదు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో లా ఇక్రాహా ఫిద్దీన్ అనగా ఇస్లాం ధర్మము విషయంలో బలవంతం లేదు అని తెల్పినాడు. అలాంటప్పుడు బలవంత మాతమర్పిడికి అనుమతిని ఎవరిచ్చారు?. ఏ విధముగా బలవంతం చేయవచ్చు?. బలవంతంగా ముసల్మానులుగా మార్చబడిన వారు ఎంతో సత్యతను అవలంభిస్తూ, విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ ఎలాంటి జీతం లేకుండానే రెండు మూడు వందల మంది ఏకమై వెయ్యి మందిని ఎదురించుటకు సిద్ధమవుతారా?. వెయ్యి మందికి చేరుకోగానే లక్షల సంఖ్యలో ఉన్న సైన్యాన్ని ఓడించెదరా?. తమ ధర్మాన్ని కాపాడుకోవడం కోసం శత్రువుల దాడులను ఎదుర్కొంటూ మేకలు, గొర్రెల వలే తమ తలలను నరికించుకోని తమ రక్తంతో ఇస్లాం సత్యతను దృవీకరించెదరా?. దైవ ఏకత్వంను స్థాపించడం కోసం నిరాడంబర జీవితాన్ని జీవిస్తూ, అనేక కష్టాలను ఎదుర్కొంటూ ఆఫ్రీకా ఖండానికి చెందిన ఎడారుల వరకు చేరుకొని ఆయా దేశాలలో ఇస్లాంను వ్యాపింపజేయుదురా?. ఇంకా ఏన్నో రకాల సమస్యలను, క్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ ఎలాంటి యుద్ధం చేయకుండానే కేవలం నిరాడంబరుల వలే ఆ

దేశానికి చేరుకొని ఆ దేశ ప్రజలకు ఇస్లామీయ బోధనలను నేర్పించెదరా?. వారి బోధనల వలన, వారి శుభప్రదమైన ఉపన్యాసాల ద్వారాఆ దేశంలో కొన్ని కోట్ల మంది ముసల్మానులైనారా?. ఆ తరువాత ఆడంబరతను అవలంభిస్తూ భారతదేశానికి చేరుకొని ఆర్యప్రాంతంలో అధిక భాగాన్ని ఇస్లామీయ ప్రాంతంగా మార్చగలిగారా? అంతేగాకా యూరప్ సరిహద్దుల వరకు లా ఇలాహ్ ఇల్లల్లాహు నినాదాన్ని చేరవేసారా?. బలవంతంగా ముసల్మానులైనవారే ఇవన్నియు చేశారని మీరు మనస్ఫూర్తిగా చెప్పండి చూద్దాం. మనస్సులో అవిశ్వాసాన్ని నింపుకొని, నోటితో విశ్వాసాన్ని జాలువార్చారా?. అలా ఎన్నడు కాదు. ఇవన్నియు విశ్వాస తేజస్సు కూడిన మనస్థత్వం గలవారు మాత్రమే చేశారు. వారి మనస్సులో ఎల్లప్పుడు అల్లాహ్ యే ఉన్నాడు. ”

(పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 468–469)

ఈ ఖుర్ఆన్ సూక్తులు మరియు బోధనల ఆధారముగా చూసినచో మత మార్పిడికి పాల్పడిన వారి శిక్ష మరణం కాదని అర్థమవుతుంది. కావున ఇప్పుడు తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ధర్మభ్రష్టుల శిక్ష మరణం కానప్పుడు మరి హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులను ఎందుకు హత్యచేశారు?. హత్య చేయమని ఎందుకు ఆదేశించారు?.

వాస్తవమేమనగా చరిత్రను క్షుణ్ణముగా పరిశీలించినచో మనకు చాలా సులువుగా తెలియువిషయేమనగా, హజ్రత్ అబూబకర్ రజి కాలంలో ధర్మభ్రష్టతను అనుసరించు వారు కేవలం ధర్మభ్రష్టతను అనుసరించడమే గాకుండా తిరుగుబాటు కూడ చేశారు. కేవలం తిరుగుబాటుయే గాకుండా రక్తపిపాసపు లక్ష్యాల కోసం పన్నాగాలు రచించారు. ఈ క్రమంలోనే వారు కేవలం మదీనాపై దాడి చేసి ఇస్లామీయ ప్రభుత్వాన్ని కూల్చడమే గాకుండా వివిధ ప్రాంతాలలో ఉన్నటు వంటి ముసల్మానులందరిని కనికరం లేకుండా దొరికిన చోట దొరికినట్లుగానే హత్యచేయు కార్యక్రమాలకు తెరలేపారు. ముసల్మానుల శరీర భాగాలను కోసి, చిత్రహింసలకు గురి చంపారు. వారిని సజీవ దహనం చేయసాగారు. ఈ ధర్మభ్రష్టులు దోపిడి, దౌర్జన్యాలకు పాల్పడమే గాకుండా హత్యలు, మానభంగాలకు పాల్పడుతూ, విద్రోహచర్యల వంటి భయంకరమైన నేరాలకు నాంది పలికారు. అందుకే వారి నుండి ముసల్మానులను కాపాడడం కోసం, వారి నేరాలకు శిక్షించడం కోసం, దాడులు చేయువారితో యుద్ధం చేయడమైనది. ఈ క్రమంలోనే జఝూఉ సయ్యిఅతి సయ్యిఅతి మ్మిస్లుహా ప్రకారం ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని కూడ అలాంటి శిక్షలకే గురిచేయమని, వారి హత్యచేయమని ఆదేశించడమైనది. కావున చారిత్రక మరియు జీవన రచనలతో కూడిన గ్రంథాల నుండి కొంత వివరణను తెల్పుతాను.

తారీఖే ఖమీస్‌లో ఈ విధముగా లిఖించబడి ఉన్నది. ఖారిజ బిన్ హిస్న ధర్మభ్రష్టులలో ఒకడు. ఇతడు తన తెగకు చెందిన కొంత మందిని తీసుకొని మదీనా వైపు బయలుదేరినారు. మదీనా ప్రజలు యుద్ధం కోసం బయలుదేరక ముందే వారిని అక్కడే అడ్డుకోవాలని, వారు అజ్ఞాంగా ఉండగానే వారిపై దాడి చేయాలని భావించాడు. ఈ క్రమంలోనే అతడు హజ్రత్ అబూబకర్ రజి మరియు వారి మిత్రులైన ముసల్మానులు ఇంకా యుద్ధానికి సిద్ధం కాని సమయంలోనే దాడి చేశాడు.

(తారీఖే ఖమీస్, సంపుటి 3, పుట 173, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2009)

ధర్మభ్రష్టులు కేవలం మదీనాపై దాడి చేయడమే గాకుండా హజ్రత్ అబూబకర్ రజి వారిని ఓడించిన తరువాత తమ ప్రాంతాలకు పారిపోయి అక్కడ ఉన్నటు వంటి సత్యవంతులైన, విశ్వాసులైన మరియు తమ తెగవారు మార్గభ్రష్టులైనా కూడ వారు మాత్రం ఇస్లాం ధర్మంపై స్థిరత్వంతో ఉన్న ముసల్మానులను నిరంకూశంగా చంపివేశారు. గత జుమా ప్రసంగంలో కూడ కొంత మేరకు ఈ అంశాన్ని గూర్చి ప్రస్తావించడమైనది.

ఈ క్రమంలోనే అల్లామా తిబ్రి ఇలా లిఖించాడు. హజ్రత్ అబూబకర్ రజి దాడికి పాల్పడిన వివిధ తెగలను ఓడించిన తరువాత బనూ జుబ్‌యాన్ మరియు అబస్ తెగలకు చెందిన వారు తమ ప్రాంతాలలో ఉన్నటు వంటి ముసల్మానులపై దాడి చేశారు. వారిని విభిన్న పద్ధతులలో చంపివేశారు. వారిని చూసి ఇతర తెగల వారు కూడ వారిని అనుసరించారు. అనగా ఆయా తెగల వారు కూడ తమ ప్రాంతాలలో ఉన్నటు వంటి ముసల్మానులను నిరంకూశంగా చంపివేశారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 256, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్, 2012)

అల్లామా ఇబ్నే కసీర్ ఈ విధముగా పేర్కొన్నాడు. అబస్ మరియు బనూ జుబ్‌యాన్ తెగలకు చెందినవారు తమ ప్రాంతాలలో ఉన్నటు వంటి అనేక మంది ముసల్మానులను చాలా ధారుణంగా హత్యచేయడం ప్రారంభించారు. వారిని చూసి ఇతర తెగల వారు కూడ అలాగే వ్యవహరించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడి ముసల్మానులను హత్యచేసిన ప్రతి తెగవారితో యుద్ధం చేస్తానని ప్రమాణం చేశారు.

(అల్ బదాయతు వన్నిహాయతు లి ఇబ్నే కసీర్, సంపుటి 3, భాగం 6, పుట 310, ఫస్లున్ ఫి తసద్ది స్సిద్దీఖి లి ఖితాలి అహ్లిర్రిద్దతి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ముందుగా తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త వినగానే ధర్మభ్రష్టత్వాన్ని ఎంచుకున్న తెగలవారు కేవలం మతపరమైన అభిప్రాయ బేధాలకే పరిమితమై ఉండకుండా వారు ఇస్లామీయ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. ఖడ్గాన్ని చేతపట్టుకున్నారు. మదీనా మునవ్వరపై దాడి చేశారు. తమ తమ తెగలకు చెందిన ముసల్మానులను తామే చంపివేశారు. సజీవ దహనం చేశారు, ముసల్మానుల అవయవాలను కోసివేశారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ను గూర్చి ప్రస్తావించుతూ తిబ్రి తన చారిత్రక పుస్తకంలో ఈ విధముగా వ్రాసారు. అసద్, ఘతఫాన్ మరియు హవాజాన్ మరియు సులైం మరియు తై తెగల వారు ఓడిపోయిన సమయంలో ఖాలిద్ బిన్ వలీద్ రజి ఆయా తెగలవారిని క్షమించకుండా శిక్షించారు. ఆం విద్రోహచర్యలకు పాల్పడిన వారిని పట్టుకొచ్చి అప్పగించిన వారిని మాత్రమే క్షమించారు. వారు ధర్మభ్రష్టత్వంను అవలంభించడమే గాకుండా ముసల్మానులను సజీవ దహనం చేశారు, వారి అవయవాలను కోసివేశారు. వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 265, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

అల్లామా ఇబ్నే ఖుల్దూన్ ఈ విధముగా లిఖించారు: అరబ్ ధీవికి చెందిన ఈ ధర్మభ్రష్ట తెగలవారు హజ్రత్ అబూబకర్ రజి మరియు ముసల్మానులతో యుద్ధం చేయాలనే ఉద్దేశంతో మదీనాకు బయలుదేరినారు.

(తారీఖ్ ఇబ్నే ఖుల్దూన్, సంపుటి 2, పుట 436, ఖబర్ బనీ తైమీమ్ వ సజాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016)

తారీఖే తిబ్రిలో అందరి కంటే ముందుగా అబస్ మరియు జుబ్‌యాన్ తెగలవారు దాడి చేసినట్లుగా కూడ లిఖించబడి యున్నది. ఈ కారణం చేతనే హజ్రత్ ఉసామా రజి మదీనాకు తిరిగి రాకముందే హజ్రత్ అబూబకర్ రజి కు వారితో యుద్ధం చేయవలసి వచ్చింది.

(తారీఖే తిబ్రి లి ఇబ్నే జరీర్ తిబ్రి, సంపుటి 2, పుట 254, బాబ్ బఖియ్యతుల్ ఖబర్ అన్ అమరల్ కజిబల్ అన్సి, దారుల్ ఫికర్ 2002)

అల్లామా ఇబ్నే ఖుల్దూన్‌లో ఈ విధముగా లిఖించారు. రబీఅ తెగలవారు ధర్మభ్రష్టతను అనుసరించారు. ఆపై వారు తమ నాయకుడిగా ముంజిర్ బిన్ నూఉ మాన్‌ను ఎన్నుకున్నారు, తరువాత కాలంలో అతని పేరు మఘ్‌రూర్ అని పడింది. వారు అతనినే తమ రాజుగా ఎన్నుకున్నారు.

(తారీఖే ఇబ్నే ఖుల్దూన్, సంపుటి 2, పుట 439–440, బాబ్ రుద్దతుల్ హతమి వ అహ్‌లిల్ బహ్‌రైన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016)

అల్లామా అయినీ సహి బుఖారి విశ్లేషకులు ఇలా లిఖించారు: హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు జకాత్ చెల్లించుటకు నిరాకరించిన వారితో యుద్ధం చేయడానికి గల ప్రధాన కారణం వారు తమ ఖడ్గాల ద్వారా జకాత్ చెల్లించువారిని అడ్డుకున్నారు. పైగా ముస్లిం సమాజంకు వ్యతిరేకముగా ప్రజలను యుద్ధం కోసం రెచ్చగొట్టారు. (ఉమ్దతుల్‌ఖారి, కితాబుఇస్తితాబతుల్ ముర్తదీన్ వల్ ముఆనిదీన్ వ ఖితాలుహుం. బాబ్ ఖతలు మన్ అబా... సంపుటి 24, పుట 122, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)

అల్లామా షోకాని ఇలా తెలిపారు: ఇమాం ఖత్తాబిగారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ధర్మభ్రష్టతను అనుసరించువారిని, జకాత్ చెల్లించుటకు నిరాకరించువారిని గూర్చి అనేక కారణాలను పేర్కొన్న తరువాత ఇలా వ్రాసారు. నిజానికి చూసినచో వీరందరు తిరుగుబాటు దారులు. కాని వీరిని ధర్మభ్రష్టులని ఎందుకు అంటారనగా వీరు కూడ ధర్మభ్రష్టతను అవలంభించిన వారిలో కలిసి పోయారు.

(నీలుల్ అవ్‌తార్ లి అల్లామా షోకాని, కితాబు జ్జకాత్, పుట 724, దారుల్ కుతుబుల్ అరబి బెహ్‌రూత్ 2004)

ఒక రచయిత పదే పదే తమ పుస్తకంలో ధర్మభ్రష్టతను అవలంభించిన

వారిని పదే పదే ద్రోహులు, తిరుగుబాటు దారులు అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారు ఈ విధముగా వ్రాసారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన వార్త అరబ్ మొత్తం చేరగానే నలువైపుల నుండి తిరుగుబాటు సెగలు ఎగిసి పడసాగాయి. ఆ సెగలలో అన్నింటికన్న ఎక్కువ యమన్ దేశస్తులు బలి అయ్యారు. నిజానికి నిప్పును రాజేసిన అన్‌సి అనబడే వ్యక్తి హత్యచేయబడ్డాడు. బనూ హనీఫా తెగలో ముసైల్మా మరియు బనూ అసద్ తెగలో తులైహా అనబడే వ్యక్తులు ప్రవక్తుత్వ ప్రకటనలు చేశారు. వేలాది మందిని తమతో కలుపుకున్నారు. మాకు ఖురైష్ల ప్రవక్త కంటే అసద్ మరియు ఘత్ఫాన్ తెగల మిత్ర పక్షకులైన తెగలవారి ప్రవక్తయే ఎక్కువ ప్రియులని ప్రజలు ప్రచారంచేయసాగారు. ఎందుకనగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మృతి చెందారు కాని తులైహా సజీవంగా ఉన్నాడు. ఈ తిరుగుబాటును గూర్చి హ॥జ్రత్ అబూబకర్ రజికు తెలియగానే వారు రజి ఆయా ప్రాంతాలకు చెందిన అధికారుల నుండి పన్ను సేకరుల నుండి పూర్తి స్థాయిలో సమాచారం తెలియనంత వరకు మనం వేచి ఉండాలని అన్నారు. చాలా రోజులు గడవకముందే పన్ను సేకరుల నుండి నివేధికలు వచ్చాయి. ఆయా నివేధికల ద్వారా తిరుగుబాటు దారులు కేవలం ప్రభుత్వాన్ని కూల్చివేయడమే గాకుండా వారి వారి ప్రాంతాలలో ధర్మభ్రష్టతను అవలంభించకుండా ఇస్లాంపై నిలకడగా ఉన్నవారి ప్రాణాలకు కూడ హాని కల్గించుటకు సిద్ధముగా ఉన్నారని స్పష్టముగా తెలిసింది. ఇలాంటి పరిస్థితులలో హ॥జ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి పూర్తి స్థాయిలో తిరుగుబాటు దారులతో పోరాడవలసి వచ్చింది. తిరుగుబాటు దారులను అన్ని విధాలుగా ఓడించి పరిస్థితులను చక్కదిద్దడం తప్ప మరో దారి లేకుండెను.

(హ॥జ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్ అనువాదం, పుట 131, ఇల్మే ఇర్ఫాన్ పబ్లిషర్స్ లాహోర్)

మరొక రచయిత ఈ విధముగా పేర్కొన్నాడు: హ॥జ్రత్ అబూబకర్ రజి అరబ్‌కు చెందిన వివిధ ప్రాంతాలలో తిరుగుబాటుకు ఆజ్యం పోస్తున్నటు వంటి ధర్మభ్రష్టులను అణిచివేయాలనే సంకల్పాన్ని కల్గియున్నారు. వారి వలన ఇస్లాం తేజస్సులు, మరియు వారి మిరిమిట్లు గొల్పు అల్పప్రాణులకు ఆపద పోంచియుండెను.

(సయ్యదినా అబూబకర్ రజి, అబూనస్సర్ అనువాదం పుట 603)

మరొక రచయిత ఈ విధముగా వ్రాసారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అరబ్‌కు చెందిన అనేక మంది నాయకులు ధర్మభ్రష్టతను అవలంభించారు. ఆపై తమ తమ ప్రాంతాలను తామే పాలించు కోసాగారు. ఈ ధర్మభ్రష్టత ఎక్కువగా రాజకీయ రంగును పులుముకున్నట్లుగా పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ధార్మిక పరమైన భ్రష్టత చాలా తక్కువగానే ఉన్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ప్రాపంచిక జీవితపు చివరి రోజులలో అరబ్‌కు చెందిన కొన్ని తెగల నాయకులు తమ రాజకీయ తిరుగుబాటుకు ధార్మిక భ్రష్టత అనే రంగును పూయడం కోసం ప్రవక్తుత్వ ప్రకటనలు కూడ చేశారు.

(ఖులాఫాయే రాషిదీన్, హకీం ముహ్మూద్ జఫర్, పుట 58, ప్రచురణ తఖ్లీకాతే అక్రం ఆర్కేడ్ లాహోర్)

మొత్తానికి ఈ పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఇన్షా అల్లాహ్ మిగిలిన భాగాన్ని తదుపరి ప్రసంగంలో ప్రస్తావించుతాను.

ఈ చారిత్రాత్మక ఆధారాల సారంశం ఏమనగా, ధర్మభ్రష్టతను అవలంభించిన తెగలవారు జకాత్‌కు చెందిన ధనమును అడ్డుకున్నారు. అనగా ప్రభుత్వ పన్నులను బలవంతంగా అడ్డుకున్నారు. కొన్ని ప్రాంతాలలో జకాత్ ధనమును దోచుకున్నారు. సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఖిలాఫత్ కేంద్రమైన మదీనాపై దాడులు చేశారు. ధర్మభ్రష్టతను అవలంభించని ముసల్మానలను క్రూరంగా హత్య చేశారు. కొందరిని సజీవదహనం చేశారు. కావున ఇలాంటి ధర్మభ్రష్టులు ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయడం వలన, ప్రభుత్వ ఖజానాను దోచుకున్నందున, ముసల్మానులను హత్య చేసినందున, కొందరిని సజీవ దహనం చేసినందున మరణశిక్షకు అర్హులైనారు. కావున వారు చేసిన నేరానికి వారిని శిక్షించడం జరిగింది. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పింది. జజాఉ సయ్యిఅతి సయ్యిఅతి మిస్‌లుహా (షురఅహ్:41) నేరస్తుడికి అతని నేరానికి అనుగుణముగా శిక్షను విధించాలి. మరొక చోట ఈ విధముగా గలదు. ఇన్నమా జజాఉల్లజీన యుహారిబూనల్లహా వ రసూలహు వ యస్ఔన ఫిల్ అర్‌జి ఫసాదన్ అన్ యుఖత్తలూ అవ్ యుసల్లబూ అవ్ తుఖత్తఅ అయిదీహిం వ అర్‌జులుహుం మిన్ ఖిలాఫిన్ అవ్ యున్‌ఫౌ మినల్ అర్‌జి (మాఇదహ్:34) అనగా ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్తతో యుద్ధం చేస్తారో ఇక్కడ ఈ సూక్తి ఉద్దేశమేమనగా ఎవరైతే ప్రవక్త మరియు ప్రవక్త యొక్క ఉత్తరాధికారులతో లేదా ఇస్లామీయ ప్రభుత్వాలతో యుద్ధం చేస్తారో ఎందుకనగా అల్లాహ్‌తో ఎవరు కూడ యుద్ధం చేయలేరు కాదా!. అల్లాహ్‌ను చెంపదెప్ప కొట్టలేరు, అల్లాహ్‌పై రాళ్ళను విసరలేరు, అల్లాహ్‌పైకి బాణాలు వేయ్యలేరు, అల్లాహ్‌ను ఖడ్గముతో భయపెట్టలేరు. అందుకే అల్లాహ్ తాలాతో యుద్ధం చేయడమనగా వ యస్అవ్‌న ఫిల్ అర్‌జి ఫసాదన్ లో తెలుపడమైనది. అల్లాహ్ మరియు అతని ప్రవక్తతో యుద్ధం చేయడమనగా ఇదే. దీని విశ్లేషణ ఏమిటనగా, ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్తతో యుద్ధం చేస్తారో అనగా దేశంలో అల్లకల్లోల వాతవరణంను సృష్టిస్తారో, హత్యలు మానభంగాలకు పాల్పడుతారో, దోపిడి దొంగతనాలు చేస్తారో, ఆయుధాలతో తిరుగుబాటు చేస్తారో వారి శిక్ష యుఖత్తలూ అవ్ యుసల్లబూ అనగా వారితో భీకరమైన యుద్ధం చేసి వారిని హతమార్చాలి లేదా వారిని సిలువపైకి ఎక్కించి చంపివేయాలి. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా కొంత వివరణను తెలిపాను. మిగిలిన వివరణను తదుపరి ప్రసంగంలో వివరించెదను.

ఇప్పుడు నేను కొంత మంది మృతులను గూర్చి ప్రస్తావించి వారి జనాజ నమాజ్‌ను కూడ చదివించుతాను. మొదటి ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ బషీర్ షాద్ గారిది. వీరు మాజి మురబ్బి గారు. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. 91వ సంవత్సరాల వయస్సులో వీరు మృతిచెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారి తండ్రిగారికి 1926లోనే బైఅత్ చేయు భాగ్యము లభించినది. 1945లో వీరు 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత మదర్స అహ్మదియ్యాలో ప్రవేశం పొంది 1952లో ఫాజిల్ మురబ్బి పరీక్షలో ఉత్తమమైన స్థాయిలో ఉత్తీర్ణతను సాధించారు. 1954లో జామియతుల్ ముబష్షిరీన్ రబ్వా నుండి షాహిద్ డిగ్రిని పొందారు. ఆ తరువాత ఒక సంవత్సరం వైద్య విద్యను అభ్యసించారు. 56 నుండి 57 వరకు వకాలతే తబ్షీర్ రబ్వాలో సేవలందించారు. 1958లో సెరలేవన్‌లో నియమితులైనారు. అక్కడికి వీరిని ముబల్లిఘ్‌గా పంపించారు. అక్కడ వీరికి అనేక ప్రాంతాలలో సేవలందించు భాగ్యము లభించినది. అక్కడి సేరలేవన్ లో వీరు ప్రెస్ ను కొనసాగించారు. ఆ తరువాత వారు అక్కడి నుండి నైజరీయాకు పంపబడ్డారు. అక్కడ కూడ వారు చాలా బాగా పని చేశారు. 3 సంవత్సరాల తరువాత 1964లో నైజీరియా నుండి తిరిగి పిలిపించడం జరిగింది. ఆ తరువాత 64లో మరల వారిని నైజీరియాకు పంపించడం జరిగింది. 67లో వీరు బెనీన్‌కు ప్రచారం కోసం పర్యటించారు. అక్కడి ప్రాంతీయులకు ప్రచారం చేసి వారిని బైఅత్ చేయించు భాగ్యము కూడ వారికి అల్లాహ్ తాలా కల్పించాడు. 1970లో హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ స్సాలిస్ రహ్మహుల్లాహ్ ఆఫ్రీకా పర్యటనకు వెళ్ళినప్పుడు హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ రహ్మ కానూ ప్రాంతానికి చేరుకున్నప్పుడు అక్కడ వారు 100 మంది నూతన అహ్మదీయులను హుజూర్‌కు బహుమతిగా అందించారు. అందుకు హుజూర్ అన్వర్ గారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. దుఆ చేయించారు. ఆ తరువాత తమ శుభప్రదమైన తలపాగను బషీర్ షాద్ గారికి అందించారు. 1970లో మరల వారు తిరిగి వస్తున్న సమయంలో వారికి ఉమ్రాచేయు భాగ్యము కూడ లభించినది. 1983లో మృతున్ని మజ్లిస్ కార్‌పర్దాజ్ బెహిష్తి మక్బరా రబ్వాలో సెక్రటరీగా నియమించారు. 1984లో జమాఅత్ వ్యతిరేకముగా జారి చేయబడిన ఆర్డినెన్స్ తరువాత హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మకు ప్రస్థానం చేయవలసి వచ్చినప్పుడు ప్రస్థానం కంటే ముందు హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ సమక్షంలో జుమా ప్రసంగాన్ని ఇచ్చే భాగ్యము కూడ వీరికి లభించినది. ఈ విధముగా వీరి పేరు చరిత్రలో కూడ నిలిచిపోయింది. 1988లో స్వీయ పరిస్థితుల వలన మృతుడు హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ సన్నిధిలో పదవి విరమణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తు ఆమోదించబడిన తరువాత వారు అమెరికాకు వెళ్ళిపోయారు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్య నస్రీన్ అఖ్తర్ షాద్ మరియు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు గలరు. అల్లాహ్ తాలా వీరిని మన్నించుగాకా!, వీరిని కరుణించుగాకా!. జమాఅత్ మరియు ఖిలాఫత్ పట్ల వీరి సంతానానికి కూడ సంపూర్ణ విధేయతను ప్రదర్శించు భాగ్యమును కల్పించుగాకా!.

రెండవ ప్రస్తావన ముహమ్మద్ సాధీఖ్ గారిది. వీరు రానా అలీం దీన్ గారి కుమారుడు. సియాల్‌కోట్ జిల్లాకు చెందిన మలియానవాల వాస్తవ్యులు. వీరు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతుని తండ్రి 1938లో ఖాదియాన్ చేరుకొని బైఅత్ చేశారు. మృతుడు నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు. తహజ్జుద్‌ను సల్పేవారు. దుఆలు చేయువారు. చాలా ధైర్యవంతులు, భయం తెలియని వారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం గలవారు. ఖలీఫా గారి ఆదేశం మేరకు నడుచుకునేవారు. తమ పిల్లలందరికి ఎల్లప్పుడు జమాఅత్‌తో ముడిపడి

ఉండాలని, ఖిలాఫత్ పట్ల అభిమానాన్ని, విధేయతను ప్రదర్శించాలని సూచించేవారు. 1974లో మరియు 84లో వీరిపై జమాఅత్ వ్యతిరేకుల నుండి చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొవలసి వచ్చింది. అయినా కూడ ఎంతో సహనంతో ఓర్పుతో నిలకడగా ఉన్నారు. వీరి జ్ఞాపకార్థం 6 గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుమారుడు ఒకరు రానా ముహమ్మద్ అక్రం మహ్మూద్ నైజీరియాలో ముబల్లిఘ్ సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. జమాఅత్ సేవలో నిగ్నమై ఉన్నందున తండ్రి జనాజ మరియు సమాధి కార్యక్రమంలో పాల్గొనలేక పోయారు. అంతకు ముందు వారి తల్లి కూడ 2018లో మృతి చెందినది. అప్పుడు కూడ మురబ్బీగారు వారి తల్లి జనాజలో కూడ పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వారికి సహనంను, ఓర్పును అనుగ్రహించు గాకా!. మృతుని స్థాయిని అంతస్థును పెంచుగాకా!.

మూడవ ప్రస్తావన గౌ॥ డాక్టర్ మహ్మూద్ అహ్మద్ ఖ్వాజా గారిది. వీరు ఇస్లామాబాద్‌కు చెందినవారు. కొన్ని రోజుల క్రితం వీరు 78 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్‌చేశారు. వారి వంశంలో అహ్మదియ్యత్ వారి తండ్రిగారైన ఖ్వాజా ముహమ్మద్ షరీఫ్ గారి ద్వారా వచ్చింది. వారు ఒక కలను చూసి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కాలంలో బైఅత్ చేశారు. చాలా పుణ్యాత్ములు. అందుకే వారి కుటుంబ సభ్యులు జమాఅత్‌ను వ్యతిరేకించిన కూడ అల్లాహ్ తాలా వారికి మూడు సార్లు కలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయమని ఆదేశించడంతో చివరికి వారు బైఅత్ చేశారు.

డాక్టర్ మహ్మూద్ ఖ్వాజా గారు ప్రాథమిక విద్యను పేషావర్‌లో అభ్యసించారు. ఆ తరువాత 1966లో యూనివర్సిటి ఆఫ్ పేషావర్ నుండి ఏం. ఎస్. సిలో డిగ్రీని పొందారు. ఆ తరువాత 1973లో లా ట్రోబ్ యూనివర్సిటి నుండి ట్రోబే హై లేదా ట్రోబ్ హై మెల్బర్న్ నుండి పి.ఎచ్.డి డిగ్రీ పొందారు. పాకిస్తాన్‌తో పాటు ఇతర దేశాల యునివర్సిటిలలో కూడ విద్యను అభ్యసించారు. ఘూనాలో కూడ క్యాంప్‌కోస్ట్ యునివర్సిటిలో విద్యను అభ్యసించారు. అందువలన వారితో నాకు పరిచయం ఏర్పడింది. అక్కడే నేను వీరిని చూశాను. చాలా సాధారణ స్వభావం గలవారు, ఎంతో వినయం, విధేయత గలవారు. నిస్వార్థ జీవులు. చాలా ఉత్తమమైన పరిశోధనలు చేశారు. పాకిస్తాన్‌లో మరియు ఇతర దేశాలలో కూడ వీరిని ఒక గొప్ప పరిశోధకులుగా గౌరవిస్తారు. చౌద్రీ అక్రం ఉల్లాహ్ గారి కుమార్తె అమతుల్ ఖయ్యూమ్ గారితో వీరి వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు , ఒక కుమార్తె.

డాక్టర్ మహ్మూద్ ఖ్వాజా గారు నుస్రత్ జహాఁ స్కీం ఆధ్వర్యంలో 1979 నుండి 1984 వరకు సెరలేవన్‌లో తమ భార్యతో కలసి జీవితాన్ని అంకితం చేయు భాగ్యము లభించినది. వీరి కుమారుడు డాక్టర్ తారీఖ్ ఖ్వాజా గారు ఇలా తెలిపారు. రమజాన్ మాసంలో ప్రత్యేకించి ఖుర్‌ఆన్ కరీంను చాలా శ్రద్ధతో అనువాదంను చదివేవారు. అల్లాహ్ మరియు అతని ప్రవక్త మరియు ఖలీఫా ఆదేశాలను ఉన్నవి ఉన్నట్లుగా పాటించుటకు ప్రయత్నించేవారు. పదాల కొద్ది మార్పు వలన కూడ తప్పుగా అర్థం చేసుకోవచ్చును. ఇస్లామా బాద్ జిల్లా అమీర్ అయినా అబ్దుల్ బారి గారు ఈ విధముగా వ్రాసారు: నాకు మరియు డాక్టర్ గారికి నుస్రత్ జహాఁ స్కీం ఆధ్వర్యంలో సెరలేవన్‌లో సేవలందించు భాగ్యము లభించినది. పాకిస్తాన్ తిరిగి వచ్చిన తరువాత వారు ప్రభుత్వ ఆసుపత్రిలో వారు ఉద్యోగం చేశారు. ఆ తరువాత ఇస్లామాబాద్‌కు వెళ్ళిపోయారు. అక్కడ వారు ఎస్, డి, పి, ఐలో పాల్గొన్నారు. వారు ఆ సంస్థలో చాలా ఆమోదయోగ్యమైన సేవలను అందించారు. చాలా ప్రాధాన్యత సంతరించుకున్నా కూడ ఎంతో స్వచ్ఛతతో, వినమ్రతతో పని చేసేవారు. వారు అహార పదార్థాలలో, క్రయ విక్రయాలలో, సౌందర్య ఉత్పత్తులు మొదలగు వాటిలో ఉపయోగించే భయంకరమైన రసాయన పదార్థలను అంతమొందించుటకు చాలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో చాలా ప్రాచుర్యంను పొందారు. ఈ ఆంశంపై అనేక పుస్తకాలను కూడ రచించారు. వారు ఎప్పుడు ఏ పుస్తకాన్ని రచించిన కూడ దాని ఒక కాపిని నాకు పంపించేవారని బారి గారు తెల్పుచున్నారు. మరల ఇలా తెలిపారు: నా వద్ద వారి పుస్తకాలు చాలా ఉన్నాయి. ఎంతో స్వచ్ఛమైన అహ్మదీయులు. ఖిలాఫత్ పట్ల వారికి చాలా అభిమానం ఉన్నది. ఎల్లప్పుడు యువకుల క్రమశిక్షణ కోసం వారి బలహీనతలను దూరం చేయడం కోసం కృషి చేసేవారు.

ఖ్వాజా మహ్మూద్ గారిని గూర్చి పాకిస్తాన్ నుండే గాకా జర్మనీ, స్వీడన్, బూకీనా ఫాస్, అమెరికా, ఆజర్ బాయిజాన్, స్వీజర్లాండ్, నైజీరియా, ఈజిప్ట్, బెహ్రైన్‌లతో పాటు అనేక దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల చాన్స్‌లర్‌లు, ప్రొఫేసర్లు, సివిల్ సొసైటికి చెందిన ఎన్‌జీవోల అధ్యక్షులు సంతాపాన్ని వ్యక్తపరిచారు. అనేక సందేశాలు అందాయి. వాటిని వారి పిల్లలు నాకు కూడ పంపించారు. ఉదా॥ ఒకటి రెండు సందేశాలను చదివి వినిపిస్తాను.

మిస్టర్ చార్లేస్ జీ బ్రౌన్ గారు వరల్డ్ ఆలియన్స్ ఫర్ మేర్క్యూరి ఫ్రీ డెనిస్ట్రీ అధ్యక్షులు వాషింగ్‌టౌన్ డి సి అమెరికా నుండి ఈ విధముగా సందేశాన్ని పంపించారు: డాక్టర్ మహ్మూద్ ఖ్వాజా గారు సాటిలేని గొప్ప విజ్ఞానవంతులు. ఎంతో అద్భుతమైన సమాజ సేవకులు. నూతన శ్రాస్తజ్ఞానం, విషపూరిత రసాయన ద్రవణాలపై వారు అసాధారణమైన శాస్త్ర పరిజ్ఞానాన్ని వ్రాసారు. స్కాలర్ షిప్‌ను పెంపొందించే మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు కలసి ప్రాథమికంగా పనిచేయుటకు కావలసిన ఏర్పాట్లన్ని చేశారు. అంతర్జాతీయ సంస్థలతో కొన్ని దశాబ్దాల వరకు కలిసి పని చేయు ఎన్నో ఆంశాలను వారు సమాజంకు ఒప్పంద రూపంలో అందించి ఆచరింపజేశారు. సివిల్ సోసైటీల మధ్య కూడ పరస్పర అనుబంధాలను కుదిర్చారు. అదే విధముగా పాకిస్తాన్‌లో విషపూరిత రసాయన ద్రవణాలను తగ్గించు కార్యక్రమంలలో చాలా చేయుతను అందించారు. వారికి 2019లో పి పి సి దా ప్లాస్టిక్ బేసిన్ కన్‌సోర్టియం ఫర్ ఎన్‌విర్ మెంట్ అండ్ హెల్త్ చేర్మైన్ అవార్డు లభించింది. డాక్టర్ మహ్మూద్ గారి సేవలు ఒక అంతర్జాతీయ స్థాయిలోని వైద్య వ్యవస్థకే నాయకత్వం లాంటివి. ఇప్పటి వరకు వారు ఎన్నుకోబడిన అధ్యక్షులలో ఒకే డాక్టర్. ఫిజీషియన్ గాకుండా ఒక పిఎచ్‌డి డాక్టర్.

అదే విధముగా చాలా మంది శాస్త్రవేత్తలు వారిని కొనియాడుతూ జర్మని, స్వీజర్లాండ్‌కు చెందిన డాక్టర్లు సందేశాలు పంపారు. అల్లాహ్ తాలా మృతున్ని మన్నించుగాకా!, వారి కుటుంబ సభ్యులకు సహానంను ఓర్పును ప్రసాదించుగాకా! వారి సత్కార్యములను వారి సంతానం కొనసాగించుగాకా!

---

(1వ పేజి తరువాత) అంతేగాక నేరస్థుడు ఎప్పటికి దైవం శత్రువు కావున అసలు పోటికియే నేను రాకుండ ఉండవలసినది. కావున మరొక్కసారి అలోచించండి ఈ భిన్న ఫలితాలు ఎందుకు వస్తున్నాయి?. మరి నాకు పోటిగా నిలిచిన పుణ్యాత్ములు ఎందుకు నాశనం అగుచున్నారు?, ప్రతి పోటిలో అల్లాహ్ తాలా నాకే ఎందుకు విజయాన్ని చేకూరుస్తున్నాడు? క్షుణ్ణంగా పరిశీలించినచో వీటి ద్వార నా మహత్త్యము నిరూపించబడడం లేదా? మొత్తంనకు ఏ చెడులనైతే నావైపు సూచించడం జరిగినదో ఆ చెడులే నా మహత్త్యమునకు నిదర్శనములుగా నిలిచినందులకు ఇది నిజంగా కృతజ్ఞతలు తెలుపుకునే సమయం, సందర్భమే.

(అనుబంధము) క్రైస్తవుల చర్చ ఇచట అవసరం లేదు. ఎందుకనగా వారి దేవుడు వారు తయారు చేయుచున్న ఆట బొమ్మలవలే, ఇతర యంత్రాల వలే వారి ద్వార స్వయంగా కనుగొనబడినవాడు. అతడి ఉనికిని గూర్చి ఏ పుటలలో కూడ ఏమి లభించదు. అంతేగాక అతనివైపు నుండి నేనున్నాననే వినికిడి కూడ రావడం లేదు. పైగా ఇతర అవతారులు చూపించినట్లుగానైన ఏ ఒక్క దైవకార్యం కూడ అతని ద్వార బహిర్గతం కావడం లేదు. ఒక కోడి మాంసంను వేయించి ఒక రోగికి తినిపించినచో కనీసం అతనికి వెంటనే బలహీనత దూరమై శక్తిఅయిన వస్తుంది కాని అతని త్యాగం కనీసం ఆ కోడి చూపిన ప్రభావమంతయు చూపడం లేదు. కోడిత్యాగం చూపే ప్రభావం కూడ చూపని అతని త్యాగంను తలచుకుంటే చాలా జాలివేస్తుంది.

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

(2వ పేజి తరువవాత) ( ఇది వ్యవసాయమునకు అనుగుణమైన ఒక పని ముట్టు, దీని ముందు భాగం వెడల్పుగా ఉండును. పూర్వం పాశ్చాత్య దేశాలలో కూడ దీనిని ఉపయోగించేవారు. కాని నేడు నూతన పరికరాలు కనుగొనబడినవి. మొత్తమునకు అతడు గ్రామము నుండి వచ్చినవాడు, ఉపన్యాసమును శ్రద్దగా వినుచున్నాడు) అచట నిలుచున్న వారిలో ఏ ఒక్కరిపైన కూడ ఆ ఉపన్యాసం ప్రభావం చూపలేదు. కాని ఆ రైతు కొద్ద సేపటికే రోదించసాగెను. దాంతో ఉ పన్యాసించు వ్యక్తిలో కపటము, అహంకారము మొ॥ నవి కలిగెను. అందుకే ఆ రైతు అతని ఉపన్యాసంను విని రోధించుచున్నాడని భావించెను. ఫలితముగా అతను సభికులను ఉద్దేశించి మాట్లాడుచు ఇలా అనెను. చూడండి మానవుల హృదయాలు కూడ ఎన్నో విధాలుగా ఉండును. అందులో ఒకరు మీరు, గంటల తరపడి మీరు నా ఉపన్యాసమును వినుచున్న కూడ మీపై ఎలాంటి ప్రభావం చూపలేదు, కాని ఈ భక్తుడపై ఎంతో త్వరగా ప్రభావం చూపినది. కొద్ది సమయం కొరకు వచ్చెను, నిలబడెను, రోధించసాగేను. మరల ఉపన్యాసకుడు ఆ రైతుపై ఎంత ప్రభావము పడెనో ప్రజలకు తెలుపుటకై నీపై ఏ విషయము ప్రభావము చూపినదో తెలుపుమని అతడిని అడిగెను. అందుకు ఆ రైతు నిన్న నా గేద దూడ కూడ ఇలాగే అరిచి అరిచి చనిపోయినది. మీ స్వరము విని నాకు ఆ గేదే గుర్తుకొచ్చినదని ఆ వ్యవసాయదారుడు తెలిపెను.

( సేకరణ: ఖత్బాతే మహమూద్, సంపుటి 6, పుట 137)

వాస్తవానికి ఆ రైతులో ఉత్తేజం కలిగెను, కాని ఆ ఉపన్యాసకుడు గొంతుచించుకొని ఉపన్యసించ సాగెను, కొన్ని సమయాలలో రోధింపజేయుటకు కూడ ప్రయత్నించెను. ఆ ప్రక్రియలో రకరకాల శబ్దాలు తీయడం వలన ఆ రైతుకు తన చనపోయిన ఆ గేద గుర్తుకు వచ్చెను. తన ఉపన్యాసము విని రోధించుచున్నాడని భావించిన ఉపన్యాసకుడు విషయమును అర్థము చేసుకొనెను. అతని దర్శన, కృత్రిమ విషయము అతని భ్రమను తొలగించెను. మనకు వ్యతిరేకంగా మాట్లాడుచున్న మౌల్వీల ఉపన్యాసములు వినినచో పూర్తిగా ఇటువంటి స్వరములే మనకు వినిపించును. మొత్తమునకు మౌల్వీలు ఈ విధముగానే ఆచరించుచున్నారు. ప్రత్యేకంచి అహ్మదియ్యత్‌కు వ్యతిరేకంగా వారిలో ఉద్రేకం కల్గినప్పుడు కూడ ఈ విధముగానే రకరకాల స్వరాలు తీస్తు ఉపన్యసించుతుంటారు. పాకిస్తాన్‌లో నవసించుచున్న లేదా పాకిస్తాన్ నుండి ఇచటకు వచ్చినవారిలో వారి ఉపన్యాసములను వినిన అనేకులు ఏవిధముగా ఉపన్యాసించుతారో, ఏ విధముగా స్వరాలను పలికించుతారో అవగాహనను కల్గియుంటారు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించడం మన అదృష్టము. లేనిచో ఇస్లాం పేరున పీఠాధిపతులు తెరిచిన దుకాణములకు మనము బలైపోయేవారము. ఈ పిఠాధిపతులలు మా దు:ఆలు ఆలకించబడుతాయని పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తుంటారు. వాటి ద్వారానే మేము మా అవసరాలను నెరవేర్చుకుంటాము. మాకు ఏ వస్తువుతో పనిలేదని, అల్లాహ్ తాలాతో మాకు చాలా సన్నిహిత సంబంధాలు గలవని, ప్రపంచము పట్ల మాకు ఎలాంటి ఆసక్తి లేదని ప్రగల్బాలు పలుకుతుంటారు. కాని వారి నిర్వహాకం ఎలా ఉండునో తెలియజేయుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక వ్యక్తిని గూర్చి ఇలా తెల్పిరి: ఒక వ్యక్తి తనకు తాను చాలా దైవ సంపన్నుడిగా భావించుకోసాగెను, కాని ఒకసారి ఒక శిష్యుని వద్దకు వెళ్ళి నా పన్ను నాకు చెల్లించమని అడిగెను. అనగా బహుమాన రూపకంగా, అందుకు ఆ శిష్యుడు కరువు కాటకాలు ఏర్పడినందున మా వద్ద ఏమియు లేవు, ఈ సారికి మన్నించండి అని వేడుకొనెను. ఆ పిఠాధిపతి చాలా సమయం వరకు అతని శిష్యునితో వాదోపవాదనలు కొనసాగించెను. చివరికి ఒక వస్తువును అమ్మివేసి ఆ పిఠాధిపతికి సమర్పించి అతని నుండి విముక్తి పొందెను. ఇలాంటి బలహీనతలు, లోపకారితత్వం వారిలో ఉండును. ఇలాంటివారే మేము చాలా గొప్ప దైవ సంపన్నులమని చెప్పుకొంటారు. ( సేకరణ: జిక్‌రే ఇలాహి, అన్వారుల్ ఉలూమ్, సంపుటి3, పుట 494-495)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

ఇది పూర్వపు విషయమేమ కాదు నేటి రోజులలో కూడ లాంటి వారు అనేకులు ఉంటారు. నేడు కూడ పాకిస్తాన్ వంటి దేశాలలో ఇలాంటి పిఠాధిపతులు అనేకులు ఉన్నారు. ఖుర్‌ఆన్‌లో అన్ని రకాల విద్యలు గలవు, అంతేగాకా అన్ని విద్యలను సమకూర్చున్న గ్రంథము ఇది. అయిన కూడ మనలో అనేకులకు ఈ గ్రంథముపట్ల శ్రద్ద అవగాహాన లేకపోవడం అనునది వేరే విషయం. వైధ్యమునకు కావలసిన మెలుకువలన్ని ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఉన్నట్లు మరియు ప్రపంచములో గల జబ్బులన్నింటికి తగిన వైద్యం కూడ ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఉన్నట్లు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు జ్ఞప్తిగలదని హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) ఒక సారి తెల్పిరి. మరల వారు ఇలా తెల్పిరి: ఈ ఆంశంను గూర్చి ఖుర్‌ఆన్ షరీఫ్‌పై శ్రద్ద చూపవలెననే కోరిక నాలో కల్గి ఉండకపోవచ్చును. బహుశా నా వివేకం ఆస్థాయికి కూడ చేరకపోవచ్చును. అయిన కూడ నాకు గల వివేకం మరియు మన పూర్వీకుల అనుభవంను చూసిన పిదప పవిత్ర ఖుర్‌ఆన్ గాకుండ మరే వస్తువు మనకు అవసరం లేదని మాత్రం నేను ఖచ్చితంగా చెప్పగలను.

(సేకరణ: ఖత్బాతే మహమూద్ సంపుటి13, పుట 503)

అందుకే పవిత్ర ఖుర్‌ఆన్‌ను నిశితంగా పరిశీలించవలెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్లేషణలను చదవవలెను. ఇంకా హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కూడ విశ్లేషణలు వ్రాసిరి. ఖలీఫాల యొక్క వివరణలు గలవు, పలు సూక్తుల విశ్లేషణలు గలవు, వాటిని చదవవలెను. స్వయముగా శ్రద్ధతో ఆలోచించవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ నుండియే విద్య, విజ్ఞాన విషయములను అన్వేషించుటకు మనము ప్రయత్నించవలెను.

మేము విద్యను అభ్యసించినాము, ఇదే చాలా ఎక్కువ, మరో విషయము గూర్చిన అవగాహాన మాకు అవసరము లేదు, ఎలాంటి అనుభవము అవసరము లేదు, ఇతరులతో సలహా తీసుకునే అవసరము లేదని కొందరు భావించుచున్నారు. కాని విద్యతో పాటు అనుభవము ఎంతో అవసరము. ఒక వ్యక్తి కేవలం పుస్తకము చదివి వైద్యుడు కాదలచినచో చాలా కష్టము, ఎంతో అసంభవము. ఉదా॥ వైద్యములో వైద్య పుస్తకములు చదివిన తరువాత ఒక అనుభవజ్ఞుడైన వైద్యునితో కలిసి రోగులను పరీక్షించి చికిత్స చేయుట చాలా అవసరము. కనుక ఒక వైద్యుడు పుస్తకములను చదివి ఒక నిపుణునితో కలిసి రోగులను పరీక్షించి చికిత్స చేయవలసిన అవసరమున్నది. అందుకే వైద్యులకు చదువుతోపాటు కళాశాలలో నిపుణులైన వైద్యులతో కలిసి ప్రాక్టికల్స్ కూడ నిర్వహించబడును. ఇలా జరగనిచో అనుభవము రాదు. ఏమి నేర్చుకోలేరు. విద్యాభ్యాస కాలములో సాధించిన అనుభవము ఒక్కటే సరిపోదు. ఏది ఏమైనప్పటికి వైద్యునికి వైద్యము ఆచరించడం మోదలు పెట్టినప్పుడే లాభదాయకమగును. లేనిచో విద్య ఎలాంటి లాభము చూపదు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం ఇలాంటి ఒక వైద్యున్ని గూర్చి ఇలా తెల్పిరి, ఒక పట్టబద్రుడైన వైధ్యుడు ఉండేవాడు. అతడు వైధ్య విద్యలో చాలా పరిశోధనలు చేసెను. చాలా విజ్ఞానాన్ని సాదించెను. చాలా కాలం విద్యభ్యాసం చేసెను. అతడు రంజత్ సింఘ్ పేరుప్రఖ్యాతలను విని అతని ఆస్థానంనకు చేరుకొనెను. రంజిత్ సింఘ్ గారి మంత్రి ఒక ముసల్మానుడు. అతడు మంత్రిని కలుసుకొని మహారాజ వారి దర్శనానికి సహకరించమని వేడుకొనెను. ఈ చర్యతో ఆ మంత్రిలో ఒకవేళ మహారాజు వద్ద ఇతను మంచిపేరును సాదించుకొన్నచో నాకు గల ఈ విలువ తగ్గునని భావించెను. అలాగే ఆ వైద్యునికి సహకరించకపోవడం కూడ వృత్తి అధర్మము అని భావించెను. సంభాషణల ద్వారా ఆ వైద్యునికి కేవలం విద్య మాత్రమే గలదు కాని అనుభవం లేదని ఆ మంత్రి గ్రహించెను. అందుకే ఆ మంత్రి మహారాజను కలుసుకొనుటకు ఆ వైద్యునికి సహకరించెను. రాజుగారు ఈ వైద్యుడు చాలా కాలం విద్యను అభ్యసించెను, పేరుగాంచిన ఎన్నో పుస్తకములను వీరు చదివెనని అతని విద్యను గూర్చి చాలా పొగుడుతు ఆ ముసల్మాను మంత్రి రాజుగారిని అనుమతి కోరెను. అందుకు రాజు గారు విద్యను అభ్యసించడం మంచిదే కాని అతనికి ఏమైన

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

అనుభవం ఉన్నదా? ఏవరికైన వైద్యం చేసినాడా? అని ప్రశ్నించగా అనుభవం రాజుగారి వలన చేకూరుతుంది, రాజుగారికి వైద్యం చేయడం ద్వారా కూడ అనుభవం లభించుతుందని మంత్రి తెలుపగా, వివేకవంతుడైన రంజిత్‌సింఘ్ అతని అనుభవం కొరకు ఈ దీన రంజిత్‌సింఘ్ ఒక్కడే ఉన్నాడా? ముందు ఆ వైద్యునికి బహుమానం ఇచ్చి పంపివేయండి అని ఆదేశించిరి.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 7, పుట 18-19)


విద్యతో పాటు అనుభవం కూడ చాలా అవసరం. ప్రపంచీకులు దీనికే అధిక ప్రాముఖ్యత నచ్చెదరు. ఏ శాఖలోనైన విద్యను అభ్యసించిన తదుపరి అనుభవం, నైపుణ్యం లేనిచో కాళ్ళు చేతులు వణుకుతుంటాయి. కొన్ని సందర్భాలలో వారు పన చేయు చోట ఇక ముందు ఏ విధముగా పని చేయాలో తెలియదు. విద్యావంతుడైనప్పటికి తలెత్తుచున్న సమస్యవలన ఆటంకములు ఏర్పడును. వాటిని దూరం చేయలేకపోవుదురు. అందుకే కేవలం ఏదేని శాఖకు చెందిన విద్యనభ్యసించి తనకుతాను గొప్ప నైపుణ్యుడిగా భావించువారికి రంజిత్‌సంఘ్ ఇచ్చిన సమాధానం వారికూడ వర్తించును. జమాఅత్ అభివృద్ధికి కూడ అనుభవం, నేర్పరితనం చాలా అవసరం. దీని ప్రాధాన్యత చాలా గలదు. జమాఅత్ యువకులు ఆధునిక విద్యను అభ్యసించుచున్నప్పుడు, అందులో నైపుణ్యంను కూడ సాదించుకోవలెను. తమ విద్యను వివేకవంతుల సూచనల ద్వారా తమ విద్యను జమాఅత్ అభివృద్ధికి దోహదపడునట్లు చూడవలెయును. ఆదునిక పరికరాలను వినియోగించుకోవలెనని మేధావులు అనేక సలహాలు ఇస్తుఉంటారు. విజ్ఞాన పరంగా ఆదునిక పరికరాలను వినియోగించుటలో తప్పులేదు. కాని వాటి ద్వారా కొన్ని సమస్యలు తలెత్తుతాయి, వాటని కూడ దూరం చేయవలసి ఉంటుంది. లేదా రాభోవు కాలంలో ఎదురయ్యే ఆటంకములను కూడ పసిగట్ట వలసి ఉంటుంది. వీటిని కేవలం అనుభవజ్ఞులు మాత్రమే పసిగట్టగలరు.

జమాఅత్ వ్యవస్థతో, ఖిలాఫత్ వ్యవస్థతో అనునిత్యం, సక్రమంగా పటిష్ట పద్ధతిలో అనుంబంధమును కొనసాగించుకున్నప్పుడే ఒక అహ్మదీయుని విశ్వాసము రక్షించబడును. దూరముగా కూర్చొని కూడ ఈ అనుబంధమును కొనసాగించుటకు కొన్ని సాధనాలను ఉపయోగించు కొనవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఈ విషయమును తెలుపుచు ఒక చోట ఇట్లనిరి. వేరుతో సంబంధము లేనంత వరకు జామఅత్ సభ్యులు జమాఅత్ విషయములలో ఎన్నడు ప్రగతిని సాధించలేకపోవడమే గాకా వారు సజీవంగా కూడ ఉండలేరు. ఈ కాలములో ఈ అనుబంధమును ఏర్పాటు చేయుటకు పత్రికలు చాలా ఉపయోగపడును. మానవుడు ఎక్కడ కూర్చున్నను అతనికి జమాఅత్ పత్రికలు అందినచో అతడు సమీపములోనే కూర్చున్నట్లు అనిపించును. ఇందుకు సరైన ఉదాహారణ నా ప్రసంగమే, మరల హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఇలా తెల్పిరి: " ప్రస్తుతం స్త్రీల సభ నిర్వహించబడుచున్నది. సభలలో ఉపన్యాసములు కొనసాగుచున్నవి. మైకుల ద్వారా ఉపన్యాసములను వినుచున్నారు. ఒకవేళ మైకుల ద్వార వారి వరకు వినికిడి చేరనిచో ఉపన్యాసంలో ఏ విషయాలు తెల్పుచున్నారని వారికి ఎలా తెలుసును. ఈ విధముగా మైకుల ద్వార మహిళలు నా ఉపన్యాసములను వినుచున్నారు." నేడు కూడ ఇచట ఈ మైకుల ద్వారా మహిళల ప్రాంగణములలో నా ప్రసంగం చేరుతున్నది, వారు వినుచున్నారు, ఈ విధముగా కూడ వారు నా సమీపంలో ఉన్నారు.

ఈ విధముగానే దూరం ఉన్న ప్రజలను తమ జాతిప్రజలతో పత్రికలు అనుబంధమును ఏర్పర్చుతాయి. అల్ హకం, బదర్ రెండు నా భుజాలు అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎల్లప్పుడు పేర్కొనేవారు. కొన్ని సందర్భాలలో ఈ పత్రికలు నష్టమును కల్గించే ఆంశములను కూడ ప్రచురించేవి, కాని వాటి ప్రచురణల వలన జరుగే నష్టము కన్న ప్రయోజనమే ఎక్కువ చేకూరేది. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ రెండు పత్రికలను తమ రెండు భుజాలుగా పరిగణించేవారు. రెండు భుజాలు అనగా మన జమాఅత్ సభ్యులతో మరియు మసీహ్ మౌవూద్‌తో అనుబంధము ఏర్పడడం. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) మరల ఇలా తెల్పిరి, ఆ కాలంలో మన పత్రికలకు ప్రజల నుండి చాలా ఆధరణ లభించేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమయంలో జమాఅత్ సభ్యుల సంఖ్య నేటి సంఖ్యతో పోల్చినచో 10 శాతం లేదా 20 శాతం మాత్రమే ఉండేది. కాని నేడు ఆ సంఖ్య వందల నుండి వేల శాతం అధికమైనది. అయినకూడ ఒక కాలంలో బదర్ పత్రికకు 1400 నుండి 1500 వందల వరకు చందా దారులు ఉండేవారు. ఆ తరువాత కాలంలో తగ్గుముఖం పట్టినది. అదే విధముగా అల్ హాఖమ్ పత్రికకు కూడ చందా దారులు అధిక సంఖ్యలో ఉ ండేవారు. ఆ కాలంలో జమాఅత్ సభ్యులు అధికంగా ఈ పత్రికలను కొనేవారు. చదువు రాని వారు కూడ ఆ పత్రికలను కొనుగోలు చేసి ఇతరులతో చదివించుకునేవారు, లేదా ఇతరులకు చదువుకొనుటకు ఇచ్చేవారు. ఈ విధానాన్ని సందేశము చేరవేయుటగా వారు భావించేవారు. ఒక గుర్రపు బండిని నడుపు ఒక వ్యక్తి తనకు చదువు రాకున్నను అల్ హాఖమ్ కొనుగోలు చేసి తన ప్రయాణికులలో నిర్మలత్వం గల వ్యక్తులకు ఆ పత్రికను చదివి వినుపించమని ఇచ్చేవారు. ప్రయాణికులలో ఎవరు మంచివారు, ఎవరు ఆవేశపరులనేది వీరు గుర్తించేవారు. ఆ పరిస్థితులలో ఏ ప్రయాణికునికైన ఆ పత్రిక నచ్చినచో అతడు తన గమ్యస్థానం చేరుకున్న పిదప ఆ పత్రిక యొక్క చిరునామను, పేరును వ్రాసుకునేవారు . ఆ తరువాత జమాఅత్‌తో సంప్రదింపులు జరిపేవారు. ఆ తరువాత వారు బైఅత్ చేసేవారు. ఆ కాలంలో వారికి చదువు రాకున్నను, గుర్రపు బండి నడుపుచు అందరికన్న అధికంగా వారు బైఅత్‌లు చేయించినట్లు చెప్పుకునేవారు. ఈ కాలములో చాలా సౌలభ్యమును అల్లాహ్ తఆలా మన కొరకు ఏర్పరచెను. ఒకటి శిక్షణ, ఖిలాఫత్‌తో దృఢమైన సంబంధము కొరకు ప్రతి అహ్మదీ ఎమ్.టి.ఏ. వినవలసిన అవసరమున్నది. దీని అలవాటు చేసుకోవలెను. రెండవది ప్రచారము కొరకు ఎమ్.టి.ఏ., వెబ్ సైట్ ప్రసారములు యున్నవి. వాటిని ఇతరులకు చూపవలెను. తమ మిత్రులతో కలిసి కూర్చొని కొన్ని సార్లు అవకాశము లభించినప్పుడు చూడవలెను. వారికి పరిచయం చేయించవలెను. మేము ఎమ్.టి.ఏ. ద్వారా ఖుత్బాలను వినడం మొదలు పెట్టినప్పటి నుండి జమాఅత్‌తో మాకు దృఢమైన సందబంధము ఏర్పడినదని నాకిప్పటికి చాలా ఉత్తరములు వచ్చుచున్నవి. కనుక నేడు ఎమ్.టి.ఏ., ఇలాగే జమాఅత్ వెబ్ సైట్ ఖశ్రీఅంశ్రీఖఎ కూడ చాలా మంచి సాధనాలు. ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సందేశమును అందించుటకు కారణాలగును. ప్రతి అహ్మదీయుని శిక్షణ, అతన్ని ఖిలాఫత్‌తో జోడించుటకు మంచి సాధనాలు. కనుక వీటితో సంబంధము ఏర్పరచు కొనుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము.

తమ సంస్కరణ జరగాలని, ఇస్లాం ఆదేశమును పాటించాలని కొందరు ఆలోచింతురు. ప్రత్యేకంగా క్రమం తప్పకుండా నమాజులు చదవాలని నమాజ్ గురించి ఇటువంటి కోరిక కోరుదురు. కాని కోరిక యున్నను తరువాత సోమరులైన వారి సహవాసములో పడిన ఫలితముగా సోమరులగుదురు. ఈ ప్రభావము తెలియకుండానే పడుచుండును. సంప్రదింపుల కొరకు ధార్మికంగా మెరుగ్గా యున్న, నమాజులను క్రమం తప్పకుండా చదివే వ్యక్తులను ఎంపిక చేయాలి. కొద్ది ప్రాంతములో పెద్ద సంఖ్యలో అహ్మదీయులు యుంటున్న రబ్వా, ఖాదియాన్ అహ్మదీయులకు ఈ కోణంలో ప్రత్యేకంగా సూచించదలచితిని. కొద్ది కొద్ది దూరములోనే మస్జిదులున్నవి, అక్కడ మస్జిదులను జనావాసాలుగా మార్చుము. జమాఅత్ గురించి దుష్ట ఆలోచనలు గల వ్యక్తులు కూడ యుందురు. వారితో దూరముండుటకు ప్రయత్నించవలెను.నితర దేశాలనుండి ఆయా ప్రాంతాలకు వెళ్ళిన కొందరు పర్యాటకులు రబ్వా వంటి ప్రదేశాలలో సామూహిక ప్రార్దన కొరకు ప్రత్యేక శ్రద్దను కనబర్చవలసి ఉన్నదని నాకు లేఖలు వ్రాస్తుంటారు. కావున రబ్వా వారు ఇటువైపు ప్రత్యేక శ్రద్దను చూపించవలెను. బలహీనులు బలహీనుల సహవాసం చేయుటకు బదులు క్రమం తప్పకుండ సామూహిక ప్రార్దనలు చేయు, జమాఅత్‌తో పటిష్ఠ అనుబంధమును కల్గినవారితో సహవాసం చేయవలెను. ఒకరి ప్రభావం మరొకరిపై ఏవిధముగా పడుతుందో, వివేక వంతులు ఆ విషయంను ఎలా గుర్తించుతారో ఒక ఉదాహరణ ద్వార హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి, ఒకసారి జాలినోస్ ఒకచోట నిలబడి యుండెను. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి పరుగెత్తుకుంటు వచ్చి





EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 26 MAY 2022 Issue No. 21.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

అతనిని హత్తుకునెను. జాలినోస్ ఎప్పుడైతే అతనిని దూరం చేయుటకు ప్రయత్నించెనో అతడు నా రక్తంను బయటకు పీల్చుము అన గట్టిగా అరువసాగెను. అందుకు అతని రక్తంను ఎందుకు తీయించుచున్నావని ప్రజలు అడుగగా అతడు తరులందరిని వీడినన్నె హత్తుకోవడాన్ని చూస్తుంటే నాలో కూడ ఏదో ఒక నాళం స్థితి తప్పిన్నట్లు భావన కలుగుతుందని, అందుకే అతడు నావైపు ఆకర్శితుడై నన్ను హత్తుకొనెను అని జాలినోస్ సమాధానం ఇచ్చెను. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి, నమాజ్ సల్పనివారితో సహవాసం చేయువారిని, నమాజ్ సల్పనివారిని అనుసరించని వారిని చూస్తుంటే అనుసరించేవారిలో కూడ ఆ తత్వం ఉన్నట్లు అర్ధం అవుచున్నది.

సామాన్యముగా ప్రతి చోట ప్రతి అహ్మదీ సోమరులైన వ్యక్తులతో కలిసియుండే బదులు క్రియాశీలకం (ూష్ఇజవ) గా యున్న వ్యక్తులతో కలిసియుండవలెను. వారితో సంప్రదింపులు జరపవలెను. ఈ సంబంధము కొనసాగినప్పుడు చురుకైన వ్యక్తుల సంఖ్య పెరుగును, అనంతరం సోమరులు కూడ చురుకైన వ్యక్తులుగా మారుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సమావేశములో ఒక సారి ఒక వ్యక్తి వచ్చి ఇట్లనెను. నేనొక మహిమ చూడదలచితిని. నాకు ఫలానా మహిమ చూపినచో నేను మిమ్ములను విశ్వసింతును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతనికిట్లు సమాధానమిచ్చినట్లు నాకిప్పటికి గుర్తున్నదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తెలిపిరి. ప్రదర్శనలు చూపుటకు అల్లాహ్ తఆలా దొమ్మరివాడు కాదు. అతని ప్రతి కార్యము వివేకముతో కూడినదైయుండును. మీకు క్రొత్త మహిమ చూపటుకు ఇంతకు ముందు చూపబడిన మహిమలతో మీరు పొందిన లబ్ది ఏమిటి ?మానవుని స్వభావం చాలా బలహీనమైనది, దానిని కూడ వ్యతరేకించడమేగాకా దానిని కూడ ఆశాస్త్రీయమైనదని నిర్ధారించును. అది కేవలం సోమరితనంలో, బలహీనతలలో మునిగితేలడానికే అది అధిక ప్రాధాన్యత నిస్తుంది. అంతేగాకుండ మూర్ఖత్వంలోనే, అశ్రద్దలోనే ఎల్లప్పుడు ఉండవలెనని అది ఆశించును. తన బాధ్యతను ఎంతవరకు నిర్వర్తించినదని ప్రశ్నించడంను కూడ అది సహించదు. అది ప్రదర్శనలను చూడదల్చినప్పుడు మాత్రం తప్పకుండ ప్రదర్శించాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అవిదేయతను ప్రదర్శించడం మానవునిలో అనాదిగా వస్తున్న ఆచారం. తద్వారా వారు షైతాన్ అడుగుజాడలో పయనించెదరు. ప్రవక్తలందరితోను చివరికి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించని వారందరుకూడ బంగారు గృహపు ఆనవాళ్ళు తెలుపమని ప్రశ్నించేవారు. ఆకాశంపై వెళ్ళి రమ్మని కూడ అడిగేవారు. అంతేగాకుండ మాఎదుటే ఆకాశంనుండి ఒక గ్రంధమును తీసుకరమ్మని కోరేవారు. ఇలాంటి నిష్ప్రయోజన మాటలకు అల్లాహ్ తఆలా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడు. గణించలేని సంకేతములు గలవు. సత్య స్వభావము కలిగియున్నవారికి అవి సరిపోవును.

తహెరికే జదిద్ ప్రారంభించినప్పుడు ఇదో క్రొత్తరకమైన స్కీంలా ఉన్నదని అభ్యతరం వ్యక్తపర్చిన వారికి సమాధానం ఇస్తు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ ( ర.అ) ఒక చోట ఇలా తెల్పిరి, నేను ప్రారంభించిన ఈ ప్రక్రియ నూతనమైనది కాదు. ఇది చాలా పురాతణమైన ప్రక్రియనే, ఇందులో "జదీద్" నూతనమైనదను పదంను నూతనత్వంను లేకుండ స్వీకరించని అనారోగ్య, బలహీన మేదస్సుగల వారికొరకు చేర్చడమైనది. ఏవిధముగానైతే చాలా కాలంనుండి ఒక రోగికి వైద్యంచేస్తున్న ఆ రోగి వైద్యునితో ఈ మందులు నాపై ప్రభావం చూపడం లేదని అంటూఉంటాడు, అప్పుడు వైద్యుడు అలాగైనచో నేను నీకు క్రొత్త మందులు వ్రాసి ఇస్తాను వాడుము అని తెలిపి ఆ మందులలోనే కొన్నింటిని మార్చి వ్రాస్తుంటాడు. మరల వారు (ర.అ) ఈ ఉదాహారణను ఇచ్చిరి, నేటికాలంలో టెంచర్ యొక్క రిడంగంను కలిపి అత్తరును తయారు చేస్తారు. క్రొత్త మందు దొరికినదని రోగి సంతోషపడును. డాక్టర్లు కూడ దానిని క్రొత్త మందుగానే పరిగణించుతారు. ఎందుకనగా వారు ఇతర మందులలో ఈ మందును కూడ వ్రాస్తుంటారు. రోగి ఆ మందును త్రాగవలెనని, అతని నమ్మకం పోగూడదని డాక్టర్లు దానిని క్రోత్తదిగానే చెబుతుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు ఒకసారి ఒక వృద్దురాలు వచ్చినది, ఆమేకు మలేరియ జ్వరం వచ్చియున్నది. చాలా రోజుల నుండి తగ్గుముఖం పట్టడంలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆమేతో కోనీన్‌ను ఉపయోగించుకొగలవని సూచించిరి. అందుకు ఆవృద్దురాలు నేను కోనీన్‌ను వాడిన కూడ వారం రోజులకు తగ్గకుండ జర్వం అంట్టిపెట్టుకొనే ఉంటుందని తెలిపెను. ఆ వృద్దురాలు కోనీన్‌ను వాడుటకు సముఖత చూపడం లేదని తెలుసుకున్నాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆవృదురాలికి వాడుటకు " దారేయిన్" అని చెప్తూ కోనీన్‌నే వాడమని ఇచ్చిరి. ఎందుకనగా సహజంగా మన ప్రాంతములో కోనీన్‌ను గోనీన్ అని పిలుచుకోవడం జరుగుతుంది. అనగా ఇరు లోకాలు అని అర్ధం. కోనీన్ అని పిలువబడిన లేదా దారీయిన్ అని పిలువబడిన రెండిటి అర్ధం ఇరులోకాలు మాత్రమే. ఇచట గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం ఆ వృద్దురాలికి ఇవి కోనీన్ కాదని చెప్పలేదు, కేవలం దారైయిన్ అనే సమఅర్ధంనిచ్చె నామమునే పలికిరి. రెండు మూడు గోలీలు వేసుకోగానే నాకు జ్వరం తగ్గుముఖం పట్టినదని ఆ వృద్దురాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ వద్దకు వచ్చి తెలిపి మళ్ళి గోలీలను తీసుకవెళ్ళేది. ముందు ఆ వృద్దురాలు సగం గోలీని కూడ తినుటకు సిద్దంగా లేకుండేను. కాని నూతన పేరు వలన ఆవిడా జర్వం తగ్గుముకం పట్టసాగెను. నేను కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విధానాన్ని అవలంభించుతు పాత ప్రక్రియకే క్రొత్త నామమును జోడించడం జరిగినది. కాని మీరు దీనిని నూతనమైనదిగానే భావించుచున్నారు. స్వచ్చత గల వ్యక్తులు ఆధ్యాత్మికంగా ఎదుగవలెనని కోరుకుంటున్నారు. అందుకే వారు ఒక క్రొత్త పేరును వినగానే ఆనంధంతో ఒక నూతన ప్రక్రియ ప్రారంభించడమైనది. కావున దీనినుండి ప్రయోజనం పొందవలెయునని ప్రయత్నించెదరు. కాని కపటముగల వారు దీనిని ఒక సరిక్రొత్త ప్రక్రియగా భావించి తడు క్రొత్త క్రొత్త ప్రక్రియలనన్నింటిని ప్రారంభించుచున్నాడని, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గార్ల విధానాలను వీడుచున్నాడని భావించెదరు. అట్టివారు ఆ ప్రక్రయను అర్ధం చేసుకోలేదు, దాని నుండి ఎలాంటి ప్రయోజనంను కూడ పొందలేరు. ఆదమ్ కాలం నుండి నేటి వరకు మనపై షైతాన్ దాడి చేసినప్పుడు దానినుండి మనలను మనము రక్షించుకొనుటకు ఒక ఉపాయమును సిద్దము చేసుకోవడమనేది అనాదిగా సాగుతున్న ఒక పరంపర. షైతాన్ దాడులనుండి రక్షించుకొనుటకు, మరియు ఆధ్యాత్మికంగా అభివృద్దిచెందుటకు మనము ఎప్పుడు ఉపాయమును సిద్దము చేసుకున్నా అది ప్రవక్తల అవతరణ యొక్క ముఖ్యలక్ష్యంను సాధించుటకే అగును. దీని కొరకే ప్రవక్తల పరంపర కొనసాగినది, చివరికి ఈ ప్రక్రియను పటిష్టం చేయుటకై హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ వచ్చిరి. ఏదైన లక్ష్యమును సాధించుకొనుటకు మరియు జమాఅత్ సామూహిక అభివృద్ధి కొరకు అది శిక్షణా పరమైన కార్యక్రమమైన లేదా మరే విధమైన కార్యక్రమమైన కూడ భాధ్యతగల పౌరులు నిరంతరం తమ ప్రయత్నములను కొనసాగించవలెయును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో ఒక బిచ్చగాడు నేడు "ముహాసిబ్" ఉన్న చోట గదికి ఎదురుగా కూర్చునేవాడు. అతనికి అహ్మదియ్యా చౌరస్త నుండి ఎవరైన వస్తున్నట్లు కనిపించినచో ఒక రూపాయి ఇవ్వమని అడుగేవాడు. వచ్చెవ్యక్తి మరి కొన్నిఅడుగులు ముందుకు వేయగానే అర్దరూపాయి అయినసరే, ఇంకా దగ్గరకు వచ్చినచో పావలా అయిన సరే, మరి కొంచం సమీపంనకు రాగానే రెండు పైసలు అయిన సరే, మొత్తం ముందుకు రాగానే ఒక పైసా అయిన సరే, అతనిని దాటవేస్తు ముందుకు వెళ్ళుచున్నప్పుడు అర్ధపైసా అయిన సరే, ఆ వ్యక్తి మస్జిద్అక్సాకు సమీపంగల మూలమడతకు చేరుకోగానే పావు పైసా అయిన సరే, అతడు చివరికి మస్జిద్ మెట్లు ఎక్కుచుండగా కనీసం మిరపకాయలైన వేయమని అడుగేవాడు. ఆ బిచ్చగాడు రూపాయి నుండి ప్రారంభించి మిరపకాయ వరకు వచ్చి ఆగిపోవును. పనులు చేయువారు కూడ ఎంతోకొంత మనం సంపాధించుకోవలెనని ఆలోచించవలెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz